# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 08, జనవరి 2024 16 పేజీలు


## పాలేరు నుంచి నీటి విడుదలపై మంత్రుల సమీక్ష



16వ పేజీలో...



2 లో..

# పుట్టిన గడ్డ.. రుణం తీర్చుకుంటా

- ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా
- అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తాం
- విద్యుత్ ఉత్పత్తిని పెంచి వెలుగులు పంచుతా
- ప్రజల కలలు నిజం చేయడమే ఇందిరమ్మ పాలన లక్ష్యం
- ప్రశ్నించే వాడిగా ఏ పదవి చేపట్టినా వన్నె తెచ్చా..
- మధిర అభివృద్ధికి నిరంతరం పనిచేస్తా..
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వైరా, జనవరి07,ప్రభాతవార్త: ప్రజా సేవకుడిగా ఉంటూ పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడమే ఇందిరమ్మపాలన లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తిని పెంచి వెలుగులు పంచుతామన్నారు. అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అన్ని హామీలను 100 రోజుల్లో అమలు పరుస్తామన్నారు. ఆదివారం వైరాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## 59జీఓ అక్రమాలపై కలెక్టర్ పంజా

### రూ. 4.35కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాల స్వాధీనం

ఖమ్మం, జనవరి 7, ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాలను అడ్డదారుల్లో 59వ జీవోను ఆసరాగా చేసుకొని అక్రమాలకు పాల్పడిన వాటిపై జిల్లా కలెక్టర్ ఆదివారం పంజా విసిరారు. 59 జీవో ద్వారా విలువైన ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టేందుకు చేసే ప్రయత్నాలను కలెక్టర్ అడ్డుకట్ట వేస్తున్నారు. ఇటీవలనే 415గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరికొన్ని నిర్మాణాలు లేని స్థలాలను గుర్తించి చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ రంగంలో దిగడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయి. అధికార బలాన్ని రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అందిన కాడికి అడ్డదారిలో ప్రభుత్వ స్థలాలను



16 లో..



2వ పేజీలో...

- ఆ కాంటాల్లో నాణ్యత ఎంత ..?
- ఎలక్ట్రానిక్ కాంటాలతో మోసపోతున్న రైతులు, వినియోగదారులు
- వ్యాపారులకు వరంగా మారిన కాంటాలు
- తూనికల కొలతల శాఖ ఎక్కడ ?
- కొరవడిన తణిఖీలు

# నయా దోపిడీ

చర్ల, ప్రభాతవార్త : గిరిజన ప్రాంత ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దళారీ వ్యాపారులు దోపిడీకి పాల్పడుతున్నారు. నవంబర్ నెల నుండి మార్చి నెల వరకు ఈ ప్రాంతంలో ధాన్యం పత్తి మిర్చి వ్యాపారం జోరుగా సాగుతుంది. పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో మారుమూల గ్రామాల రైతులకు మార్కెటింగ్ సంబంధించిన రేట్లు పెద్దగా తెలియకపోవడం వ్యాపారులకు వరంగా మారింది. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు రేటు విషయంలోను కాంటా విషయం రైతులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.



16వ పేజీలో...

## ఘనంగా అయోధ్య అక్షింతల ఊరేగింపు

# భారీగా గంజాయి పట్టివేత

16వ పేజీలో...



# పుట్టినగడ్డ రుణం తీర్చుకుంటా..

(మొదటి పేజీ తరువాయి..)

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ మన రాష్ట్రం నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని కోరామన్నారు. సోనియాగాంధీ పోటీ చేసే పార్లమెంటు స్థానం నుంచి తెలంగాణపై నిజమైన ప్రేమ ఉన్న ఏ పార్టీలు పోటీ చేయవద్దని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణాన్ని ఈ విధంగా తీర్చుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ఏటిఎం లాగా మారిందని ప్రధానమంత్రి మోడీ హోం మంత్రి అమిత్‌షాలు వ్యాఖ్యలు చేశారని, కాళేశ్వరం నిర్మాణంలో దోపిడి జరిగిందని, కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఏజెన్సీలు ఇచ్చిన సమాచారం ప్రకారమే మోడీ, అమిత్‌షాలు మాట్లాడి ఉండవచ్చు. కేంద్రంలో ఉన్న బిజెపి దగ్గర కాళేశ్వరం దోపిడి గురించి పూర్తి సమాచారం ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి కుమ్మక్కయ్యారు కాబట్టే కాళేశ్వరంపై కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర బిజెపి నాయకులు బాధ్యత లేనట్టుగా నోటికిచ్చినట్లు మాట్లాడటం సరికాదని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతిఒక్కరికి బ్యాంకు ఖాతాలో రూ.15లక్షల నగదు జమ, నోట్ల రద్దు సమయంలో బయటికి తీస్తానన్న నల్లధనం గురించి బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని మోసం మోసమని బ్రతికే బిజెపి లాగా కాంగ్రెస్ ఉండదని , రాష్ట్రంలో చిన్నాభిన్నంగా ఉన్న పాలన వ్యవస్థను దాడిలో పెట్టి జవాబుదారి పాలన అందిస్తున్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఉద్యోగులు 21వ తారీఖు వరకు జీతాలు తీసుకున్న దుస్థితి నుంచి మొదటి వారంలోనే జీతాలు ఇచ్చే ఆర్థిక స్థితిని మెరుగుపరిచామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అరాచకత్వంపై శ్వేత పత్రం విడుదల చేస్తామని విద్యుత్ ఉత్పత్తినత సరఫరా జెన్కో, ట్రాన్స్‌కో, డిస్కోల్ ఉన్న అప్పులను బయట పెట్టామని వ్యవసాయశాఖలో సమీక్ష చేసి ప్రజలకు జవాబుదారిగా భూసార పరీక్షలు పెంచి రైతులకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉండేవిధంగా సమాయత్తం చేశామని అన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ పేరిట లక్ష కోట్లు అప్పు తెచ్చి అదోగతి పాలు చేసిన కాళేశ్వరం గురించి వాస్తవాలు బయట పెట్టామని, మిషన్ భగీరథలో జరిగిన అవకతవకలపై నివేదిక తయారవుతుందని, త్వరలో బయటపెడతామని అన్నారు. పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి అతిపెద్ద సవాల్‌గా మారిన డ్రగ్స్ నిరోధానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆ శాఖ కావాల్సిన నిధులను మంజూరు చేశామని బట్టివిక్రమార్క తెలిపారు. 6 గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి ఇప్పటి వరకు రూ.6.50కోట్ల మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ క్రింద రూ.10లక్షలకు సాయాన్ని పెంచి పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామని అనానరు. విద్యా వైద్య ఉపాధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రణాళిక సంఘాన్ని తిరిగి పునరుద్ధరణ చేశామని, ఆ శాఖకు సీనియర్ ఐఏఎస్ అధికారిని సెక్రటరీగా నియమించాం అన్నారు. పైరవీలు ప్రశ్న పత్రాలు నీకు కాకుండా పకడ్బందీగా టిఎస్‌పిఎస్‌సి ద్వారా పరీక్షలు నిర్వహణకు చర్యలు చేపట్టాం అన్నారు. సంక్షేమ రంగంపై ఇందిరమ్మ ప్రభుత్వంలోనైన అధ్యయనం చేస్తుందని, ఇంక్లూసివ్ గ్రోత్‌లోకి ప్రజలను తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛ స్వాతంత్ర్యం ఒత్తిడి లేని పాలన అందిస్తామని చెప్పినట్లుగానే చేస్తున్నామని, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి ఉదాహరణ లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం అన్నారు.

ప్రతి జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వం సంకల్పిస్తుందని, ప్రజల అవసరాలు తీర్చేటువంటి స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు తీసుకొస్తామని అన్నారు. వైరా మండల స్నానాల లక్ష్మీపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శీలం వెంకటనర్సి రెడ్డి, బొర్రా రాజశేఖర్, పోదిలి హరినాథ్, ఏదునూరి సీతారాములు, దొడ్డా పుల్లయ్య, చింతనిప్పు రాంబాబు, యడ్లపల్లి చౌదరి, నూతి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# నయా దోపిడి

## -ఆ కాంటాల్లో నాణ్యత ఎంత ..?

ఏజెన్సీ ప్రాంతానికి తాడేపల్లిగూడెం, తల్లాడ, ఖమ్మం, ఏన్కూరుతో పాటు మరి కొన్ని ప్రాంతాల నుండి మిర్చి, పత్తి కొనుగోళ్ళ కోసం ఇక్కడకు వస్తుంటారు. వారు వచ్చేటప్పుడు తమ వెంట తెచ్చుంటున్న ఎలక్ట్రానిక్ కాటాల్లో ఎంత నాణ్యత అనేది వరికి అంతుపట్టని విషయం. నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ కాటా ప్రతి ఏడాది మామూలు కాటా మూడు సంవత్సరాలకు ఒకసారి కాటా నాణ్యతను తూణికలు, కొలతల శాఖ అధికారులు విధిగా తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించి సీల్ వేస్తారు. ఇది ప్రతి ఏడాది నిరంతరం ప్రక్రియ ఇవేమి పట్టించుకోని ధాన్యం, పత్తి, మిర్చి ఇతర నిత్యావసర సరుకుల అమ్మకాలు కొనుగోలు చేసే వ్యాపారులు కాటాను తమకు అనుకూలంగా మార్చుకుని ఫీడ్ చేసుకుని కాటాలో మోసం చేస్తూ వ్యాపారం సాగిస్తూ రైతులను, వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇటీవల కాలంలో మరింత టెక్నాలజీని ఉపయోగించి రిమోట్ కంట్రోల్ ద్వారా సెల్‌ఫోన్‌లో ఆపరేట్ చేస్తూ కాటా వేస్తున్నారంటే ఎంతటి మోసానికి పాల్పడుతున్నారో అర్థం అవుతుంది.

### -వ్యాపారులకు వరంగా మారిన కాటా

అక్రమ వ్యాపారులకు వరంగా మారాయి అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. చర్ల మండలంలో సుమారు ఐదు వందల వివిధ రకాల దుకాణాలు ఉన్నాయి. ఆయా షాపుల్లో తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ మామూలు కాటాలు ఉపయోగిస్తున్నారు. వీటన్నింటికి తునికల కొలతల శాఖ నిబంధనల ప్రకారం ఉన్నాయా అంటే అనుమానమే. తమ వ్యాపారానికి అనుకూలంగా కాటాలను మార్చుకుంటూ మోసానికి పాల్పడుతూ వినియోగదారులను మోసగిస్తున్నారు.

### -తునికల కొలతల శాఖ ఎక్కడ ..?

### కొరవడిన తనిఖీలు

మన్యం ప్రాంతం దళారీ వ్యాపారుల చేతిలో దగాకు గురై కాటాలో మోసపోతున్న రైతాంగానికి నిత్యం వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులను మోసగిస్తున్న కొందరు దోపిడీ వ్యాపారులపై తునికల కొలతలు (వెయిట్స్ అండ్ మెజర్‌మెంట్స్) శాఖ నిఘా పెట్టి తనిఖీలు చేపట్టాలి. ఈ ప్రాంతంలో ఇంత జరుగుతున్నా ఆ శాఖ నోరు మెదపకపోవడంతో ఇంతకీ ఆ శాఖ ఉన్నట్లా .. లేనట్లా అన్న అనుమానం కలుగుతుంది. ఇబ్బడి ముబ్బడిగా పూటకో షాపు గూడెనికో షాపుల వెలుస్తున్న షాపులలో ఉపయోగించే కాటాలను నాణ్యతను పరిశీలించి తనిఖీలు చేయాల్సిన శాఖ ఇవేమి పట్టించుకోకపోవడంతో అక్రమ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. మన్యం ప్రాంతంలో రైతులను వినియోగదారులను మోసం చేస్తున్న వ్యాపారులపై నిఘా ఉంచి కేసులు నమోదు చేసి ప్రజలు మోసానికి గురికాకుండా చూడాలని తునికల కొలతల శాఖను ఈ ప్రాంత రైతులు, వినియోదారులు కోరుతున్నారు.

### -అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

### -రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు

ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వ్యాపారం చేస్తూ రైతులను వినియోగదారులను మోసగిస్తున్న వ్యాపారులు, దళారులపై మార్కెటింగ్, తునికల కొలతల శాఖ అధికారులు నిఘా పెట్టి తనిఖీలు చేపట్టాలని రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు అన్నారు. ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. వార్త పత్రికలో దళారుల దోపిడీ వార్త రైతుల నుండి మంచి స్పందన వచ్చిందని అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పండించే ధాన్యం, పత్తి, మిర్చి మార్కెటింగ్ (అమ్మకాల) విషయంలో దగా గురవుతున్నారని అన్నారు. రేటు విషయంలో కాటా విషయంలో దళారి వ్యాపారులు మోసం చేస్తున్నారని, వివిధ ప్రాంతాల నుండి వాహనాలు వేసుకుని పత్తి కొనుగోలు చేసే వ్యాపారులు అధికంగా మోసగిస్తున్నారని అన్నారు. లైసెన్స్ లేకుండా పత్తి, మిర్చి, ధాన్యం, కొనుగోలు చేసే వ్యాపారులపై మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయం అందుకు సంబంధించిన శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు.

# టీబీజీకేఎస్ నాయకులకు ఫ్రీ మస్టర్లు

## -మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో టీబీజీకేఎస్ నాయకులకు కొంత మంది అధికారులు ఫ్రీ మస్టర్లు ఇస్తూ ప్రోత్స హిస్తున్నారని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ ఓడిపోయినప్పటికీ వారికి పని చెప్పడానికి యాజమాన్యం భయపడుతుందన్నారు. ఏరియాలో కొందరు అధికారులు ఇంకా టీబీజీకేఎస్ అధికారంలో ఉన్నట్లుగా వారికి ఫ్రీ మస్టర్లు ఇస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఫ్రీ మస్టర్లు ఇస్తూ ఇతర కార్మికులపై అధిక పనిభారం మోపుతూ వేధిస్తుంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ విషయంలో ఏరియా అధికారుల పద్ధతి మారకపోతే తమ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని విషయాన్ని సీఅండ్ఎండీ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

# గీతాంజలి డీజీ స్కూల్లో నవోదయ మాక్ టెస్ట్-2024

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

గీతాంజలి డీజీ స్కూల్లో నవోదయ శిక్షణ విద్యార్థులు సులువగా సీటు సాధించుటకై, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి నవోదయ మాక్ టెస్ట్ నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బహుమతి ప్రధానోత్సవ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి హాజరై ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతి నగదు పురస్కారాన్ని అందజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించిన జీ.శృతజ్ఞకు రూ. 3000, రెండో ర్యాంకు సాధించిన కే.కుష్మ రూ.2000, మూడో ర్యాంకు సాధించిన వైష్ణవి, అశ్విని రూ.1000లు అందుకున్నారు. క్రమశిక్షణాయుతమైన విద్య అనుభవం, అంకితభావం కల్గిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్న గీతాంజలి విద్య సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు కొనియాడారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వేములపల్లి సుబ్బారావు, డైరెక్టర్స్ ప్రిన్సిపాల్స్ ప్రవీణ్, సౌజన్య పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

నెక్కొండ, జనవరి 7, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1997-98 బ్యాక్ విద్యార్థులు మహేశ్వర గార్డెన్స్‌లో సిల్వర్ జూబ్లీ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మూసిన మాధవ్, మోహన్, కల్పన, రఫి, రాజేందర్, రవి, చంద్రమౌళి, రాంబాబు, సంగీత, మాధురి, రజిత, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఏకదశ రూపంలో పరమశివుని ప్రతిరూపం

నల్లబెల్లి, జనవరి 7, ప్రభాతవార్త

మార్గశిర మాసంలోని దనుర్మాసంగా భక్తులు పేర్కొంటూ శివవిష్ణువులను ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం రాజరాజేశ్వరుడు ఏకాదశ అవతార రూపంలో దర్శనమిచ్చాడు. దేవాలయ అర్చకులు శ్రీనివాసశర్మ, ఏకదశ రూప అలంకరణ చేయడంతో స్థానిక భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకుడు ప్రసాద వితరణ చేపట్టాడు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# భట్టివిక్రమార్క దంపతులకు ఘనస్వాగతం

## బ్రహ్మరథం పట్టిన స్నానాల లక్ష్మీపురం గ్రామస్థులు

వైరా, జనవరి07,(ప్రభాతవార్త): వైరా మండల స్నానాల లక్ష్మీపురం గ్రామానికి డిప్యూటీ సిఎం హోదాలో తొలిసారి సొంత ఇంటికి చేరుకున్న భట్టివిక్రమార్కకు గ్రామ ప్రజలు దంపతులకు దారి పొడవున అభివాదం చేసూనత బ్రహ్మరథం పట్టారు. ఇంటికి చేరుకున్న భట్టివిక్రమార్క తల్లిదండ్రులైన అఖిలాండేశ్వరరావు, మాణిక్యంలను చిత్రపటాలను పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వ్యవసాయ క్షేత్రం వద్ద తల్లిదండ్రులు అఖిలాండేశ్వరరావు, మాణిక్యమ్మ సోదరుడు మల్లు అనంతరాములు ఘాటు





వదనద డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క దంపతులు నివాళులు అర్పించారు. అనంతరం



డిప్యూటీ సిఎం హోదాలో స్నానాల లక్ష్మీపురం గ్రామానికి విచ్చేసిన దంపతులను శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, నాయకులు బొర్రా రాజశేఖర్, వెంకటనర్సి రెడినడ, నూతి సత్యనారాయణ, పొదిలి హరినాథ్, దొడ్డా పుల్లయ్య, ఏదునూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కొణిజర్ల, జనవరి07,(ప్రభాతవార్త): టిఎస్‌యుటిఎఫ్ కొణిజర్ల మడల నూతన కమిటీ ఎన్నిక, మండల మహాసభ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు మండల కమిటీ అధ్యక్షులు లాల్‌సయ్యద్ అధ్యక్షతన వహించగా జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారరు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని, వెంటనే సర్వీస్‌లో ఉన్న వారికి ప్రత్యేక టెట్ నిర్వహించి పదోన్నతులు బదిలీలు కల్పించాలని, మెగా డిఎస్సీ నిర్వహించాలని కోరారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యమ కార్యక్రమాలకు హాజరు పెరగాలని, సంఘ పటిష్ఠ నిర్మాణానికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. మరో జిల్లా కార్యదర్శి సుధాకర్, ఎన్నికల అధికారిగా వైరా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, రాయల శ్రీనివాసరావు,





బి.కృష్ణయ్య, కెమార్క్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభ సందేశాన్ని ఇచ్చారు. ఈ మహాసభల సందర్భంగా స్థానిక కొణిజర్ల మండలం నుండి పదోన్నతి పొందిన సీనియర్ కార్యకర్తలైన స్కూల్ అసిస్టెంట్‌లకు వక్క మండలాలకు బదిలీలపై వెళ్లిన స్కూల్ అసిస్టెంట్‌లకు ప్రధానోపాధ్యాయులకు చిరు జ్ఞాపికతో సన్మానించడం జరిగింది. ఈ సభలో ప్రధాన కార్యదర్శి జిడిఎస్‌వి.రమణ గత సంవత్సరం కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టడం చర్చ చేసి సభ్యులు ఆమోదం తెలపడం జరిగింది. తదనం తరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా లాల్‌సయ్యద్,



మాదాల ప్రసాద్ ఎన్నికయ్యారు. సభ ప్రారంభంలో అమరులైన ఉద్యమ నాయకులు దత్తుకి సాల్టీకి నారాయణకి రామ్‌రెడ్డికి సంతా పాన్ని నివాళులు పుష్పమాలతో అర్పించడం జరిగింది. అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చావా వెంకటేశ్వరరావు, ఉపేందర్,మురళీకృష్ణ, రాములు, టి.ము రళి, వైవి.నీలోఫర్, పద్మ, రాధారాణి, సత్య నారాయణ, హైమారాణి, పౌర స్పందన వేదిక ప్రధాన కార్యదర్శి ఏదునూతల రవి, కె.శైల జ, కె.భార్గవి, సంక్రాంతి రవికుమార్, మైనా రిటీ పాఠశాలల జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, కెజిబివిఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేత

వైరా, జనవరి07,(ప్రభాతవార్త): మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా కుట్టుమిషన్ పంపిణీ చేస్తున్నామని గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, సరితల కుమారుడు రిషివర్ధ పుట్టినరోజు సందర్భంగా మధిరకు చెందిన



నిరుపేద మహిళ జ్యోతికి కుట్టుమిషన్ పంపిణీ అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళలకు లబినద జరిగే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వైరాలోని గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్‌క్లబ్ అనేక సేవలు అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, రీజన్ ఛైర్మన్ లగడపాటి ప్రభాకర్, కొల్లా రాంబాబు, మిట్టపల్లి సత్యంబాబు, బండారు సరిత, రాయపూడి నారాయణరావు, కట్ల సురేష్, ఉడత శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## వ్యాన్, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

తల్లాడ, జనవరి 7, (ప్రభాతవార్త): వ్యాన్, బైక్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం తల్లాడ మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని మిట్టపల్లి సెంటర్ నందు రామానుజవరం గ్రామానికి చెందిన కోటిరెడ్డి బైక్‌ను అశోక్ లేలాండ్ వ్యాన్ ఢీకొనగా కోటిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు



సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## పట్టణంలో అయోధ్య శ్రీరామ అక్షితలు



ఇల్లందు,అర్బన్,జనవరి, (ప్రభాతవార్త)7: అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణి చేసే కార్యక్రమం ఆదివారం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానిన పట్టణంలోని పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి,కిరణ్,హరీస్,గొరెశెట్టి కృష్ణ(మాయ కృష్ణ)చంద్రశేఖర్,పూర్ణ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా సీఈఓ, ఫిషరీస్ ఏడి



తల్లాడ, జనవరి 7, (ప్రభాతవార్త): ఇటీవల ప్రభుత్వం ప్రజాపాలన అభయహస్తం పథకంలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను జిల్లా పరిషత్ సీఈఓ వివి. అప్పారావు, మండల స్పెషలాఫీసర్ ఆంజనేయులు ఆదివారం పరిశీలించారు. గత రెండు రోజుల నుండి తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుండగా వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ చేసే సమయంలో తప్పులు లేకుండా చూడాలని, అర్జీదారులు ఏదైతే దరఖాస్తుల్లో నమోదు చేశారో, అలాగే ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కోరారు. వీరి వెంట తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, గిర్దావర్లు ఎం. భాస్కర్, శ్రీనివాసాచారి, ఏఎస్ఓ ఎన్. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి దంపతులకు సన్మానం



తల్లాడ, జనవరి 7, (ప్రభాతవార్త): సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లను తల్లాడలో ఘనంగా సత్కరించారు. ఆదివారం తల్లాడ పట్టణానికి చెందిన వ్యాపారి వేమిశెట్టి నాగన్న మిల్లు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నాగన్న



కుటుంబ సభ్యులు సన్మానించి, జ్ఞాపిక అందజేయగా ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, అంజనాపురం ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, వడ్డే రామారావు, గోవిందు శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎర్రి నర్సింహారావు, తూము వెంకటనారాయణ, గణేషుల రవి, రావుల గోపిగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, దారా శ్రీనివాసరావు, రేకేపల్లి భాస్కర్‌రావు, పైడిపల్లి రవి, కటికి కిరణ్, మునుకూరి అప్పిరెడ్డి, కెవిఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తదితరులున్నారు.




## పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

చర్ల, ప్రభాతవార్త :



ఇటీవల పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు ధనకొండ శ్రీనివాసరావు మాతృమూర్తి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం చర్ల మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వారి నివాసానికి వెళ్ళి ధనికొండ అనసూయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుమారులు ధనుకొండ శ్రీనివాసరావు, చిన్నారిలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్‌రెడ్డి, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మానందరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం అన్నదానానికి స్పందన

చర్ల ప్రభాతవార్త:



మీకోసం మేమున్నాం కమిటీ నిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమం విజయవంతంగా 112 వారాలు పూర్తిచేసుకుంది. ఆదివారం వానపల్లి మోహనరావు దంపతులు వితరణతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. మనం కూడా ముందుకొచ్చి తమ తమ శుభకార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని అన్నారు. దాతలు వానపల్లి అనిల్ కుమార్ దంపతులు, గొట్టిపాటి శ్రీనివాసరావు, జవ్వాది సతీష్, దొడ్డి రమణారావు, మర్ల ప్రసాద్, దొడ్డి సూరిబాబు, ప్రభుదాస్, గొమ్ముగూడెం చారి, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇండియన్ రెడ్‌క్రాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం అడవి రామవరం గ్రామానికి చెందిన ఆదివాసీ ప్రజలకు ఉచితంగా దుప్పట్లును పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ ప్రతినిధులు డా.ఎస్.ఎల్.కాంతారావు, జిల్లా కో.ఆర్డినేటర్ వై.సూర్యనారాయణ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలను ఆదివాసీ ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ.రాజారెడ్డి, వీ.కామేశ్వరరావు, డా.వై.భానుప్రసాద్, పీ.సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఆర్ఎంపీలకు అవగాహన సదస్సు

**-ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పవన్ కుమార్ ఎండి న్యూరో ఫిజిషియన్**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:

గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం చర్ల రోడ్డులో ఉన్న ఆ సంఘం కార్యాలయం నందు ఆ సంఘం మండల అధ్యక్షుడు కాట సత్యం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశమునకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో గల శ్రీరామ న్యూరో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పవన్ కుమార్ ఎండి న్యూరో ఫిజిషియన్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను వారు కొనియాడారు. పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి రాత్రి, పగలు అనే తేడా లేకుండా వైద్య సేవలు అందించడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఫస్ట్ ఎయిడ్ చేసి, సలహాలు, సూచనలు అందించి సంబంధిత క్వాలిఫైడ్ డాక్టర్ల దగ్గరకు పంపించి వారి ప్రాణాలు కాపాడుతున్నారని, ఏజెన్సీ



ప్రాంతంలో వారి సేవలు ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. అందుకే ఏజెన్సీ ప్రాంతంలో గ్రామీణ వైద్యుల సేవలు విస్తరించాయన్నారు. అలాగే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో 40 మంది గ్రామీణ వైద్యులతో ఏర్పాటు జరిగిన ఈ సమావేశమునకు నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు వారికి అభినందనలు తెలిపారు. వైద్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండల అధ్యక్షులు సత్యం కాట, కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు తమ పరిధి దాటకుండ వైద్యం చేయాలని, ప్రతి ఒక్కరు వైద్యంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మారుతున్న నూతన యుగములో వైద్యంపై అవగాహన ఆర్ఎంపీలకు ఎంతో అవసరమై ఉందన్నారు. సమావేశం ఉందని తెలుపగానే సభ్యులందరూ ఎంతో ఉత్సాహంతో మీటింగ్‌కు సకాలంలో హాజరైనందుకు సంతోషం గా ఉందన్నారు. అవకాశం వస్తే వైద్యంపై అవగాహన కల్పించడానికి మన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో భద్రాచలం పట్టణ కేంద్రంలో ఒకటి, రెండు రోజులు వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. పిలవగానే శ్రీ రామా న్యూరో హాస్పటల్ కొత్తగూడెం డాక్టర్ పవన్ ఎండి న్యూరో ఫిజిషియన్ భద్రాచల పట్టణం గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఒక గంట సేపు 40 మంది ఆర్ఎంపీలకు వైద్యంపై అవగాహన కల్పించినందుకు ఆ సంఘం తరపు నుండి ప్రత్యేకంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ పవన్ కుమార్‌ను ఆ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ చారి, కే.వెంకన్న, కే.మోహన్, మధు మోహన్, కె.రమేష్, పి.రమేష్, మోహన్ కృష్ణ, జి.కుమారి, రాణి, రామలక్ష్మి, సుధాకర్, కె.వీరాభద్రం తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై నాయకుల, ప్రముఖ రౌండ్ టేబుల్ సమావేశం

**-పోరాటాలకు కార్యాచరణ**

భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గంలోని పలు సమస్యలపై భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్‌హాల్‌లో పూనెం ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూనెం ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ .. భద్రాచలం ప్రాంత ప్రజల, నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలను నిర్వహించేందుకు సిద్ధమవ్వడం జరుగుతుందని, నియోజకవర్గంలోని వెంకటాపురం, వాజేడు మండలాలను భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయాలని, అతిపెద్ద మండలాలుగా ఉన్న దుమ్ముగూడెం, చర్ల మండలాలను విడదీసి మూడవ మండలంగా శ్రీసీతారామ మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం నియోజకవర్గం 6 మండలాలుగా ఉండే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని, భద్రాచలంలోని 6 మండలాలు, పినపాక నియోజకవర్గంలోని 7 మండలాలను కలిపి భద్రాద్రి శ్రీరామ జిల్లాగా నూతన జిల్లా భద్రాచలం కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా మంత్రులను ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనలో జరిగిన తరువాత పోలవరం ముంపు పేరుతో ఆంధ్రలో కలిసిన విలీన గ్రామపంచాయతీలైన ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషో త్తపట్నం, గుండాల పంచాయతీలను భద్రాచలం మండలంలో కలపాలని, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే పేరుతో అనేక ఉద్యమాలు చేసిన తెలంగాణ ప్రాంత వాసులు భద్రాద్రి రాముడు భూములు ఆంధ్రలో ఉండడం వలన అనేక సమస్యలను తావిస్తుందని, తక్షణమే ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, భద్రాచలం యొక్క ప్రాశస్త్యాన్ని ఆ మాత్రం తగ్గకుండా అయోధ్య, యాదాద్రి తరహాలో భద్రాద్రిని తీర్చిదిద్దాని ఆ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు అదుసుమిల్లి జగదీష్, సీపీయం నాయకులు నర్సారెడ్డి, గడ్డం స్వామి, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాసన్, ఎస్కే అజీం, ఎం.ఎల్ పార్టీ నాయకులు కెచ్చెల కల్పన,శివ, న్యాయవాదులు పీ.తిరుమలరావు, కృష్ణప్రసాద్ అలవాల రాజా, భూపతిరావు,పల్లింటి దేశప్ప, లు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ల ఆవిష్కరణ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:

రాష్ట్ర శాఖ రూపొందించిన 2024 నూతన సంవత్సరం డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, గత సంవత్సరంలో విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాలను స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయం భద్రాచలం వద్ద ఆవిష్కరించినట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తమ బోధన ప్రణాళికలు రూపొందించుకోవడానికి క్యాలెండర్లు ఉపయోగపడతాయని, తాము ఎదుర్కొంటున్న సర్వీసు సమస్యలకు డైరీ, ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాలు ద్వారా పరిష్కారం



లభిస్తుందని అన్నారు. ప్రస్తుత అకాడమిక్ విధానంలో లోపభూయిష్టంగా ఉందని, ఉపాధ్యాయుడు విద్యార్థుల మానసిక స్థాయిని అంచనా వేసి బోధించే స్వతంత్రతను కోల్పోయాడని, బోధనా అనుభవంతో సంబంధం లేని వారు రూపొందించిన బోధనా విధానాలు, అకాడమిక్ విధానాల ప్రభావం విద్యార్థుల మానసిక వికాసంపై పడటం జరుగుతుందని, తిరోగమన ఫలితాలను చూస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బోధనా అనుభవం కలిగిన మేధావులతో విద్యా ప్రణాళికలను రూపొందించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యారంగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించవలసిన ప్రభుత్వ అధికారులు సకాలంలో స్పందించక పోవడమే గాక సాచివేత, అలసత్వం అలసత్వాన్ని పాల్పడుతున్నారని, ఇలాంటి పరిణామాలు కూడా బోధనపై పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.సత్తిబాబు, బి.ముత్తయ్య, బి.ప్రకాశరావు, కె.మల్లయ్య, యు.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం

కామేపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త):
పండుగ వాతావరణంలో కోలాహలంగా తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 24వ,వార్షికోత్సవ వేడుకలను కామేపల్లి మండలం కొత్తలింగాల లక్ష్మీవంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను సాంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ గ్రామీణ వైద్యుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రభుత్వం అండగా నిలవాలనికోరారు.గ్రామీణ వైద్యులకు తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.గ్రామీణ వైద్యులు గ్రామాలలో కేవలం ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేసి తదుపరి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం పంపించాలని,ఈ విషయంలో గ్రామీణ వైద్యులు ఎంతమాత్రం అవస్థలు పడవద్దన్నారు.





గ్రామీణ వైద్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరంకు చెందిన వివిధ ఆస్పత్రుల వైద్యులు, కామేపల్లి మండల సంఘం అధ్యక్షులు బండెల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి.రాము, ప్రధాన కార్యదర్శి లేతాకుల మహబూబ్‌రెడ్డి, కోశాధికారి ఆర్.అప్పారావు, ప్రచార కార్యదర్శి జి.రమేష్, గౌరవ సలహా దారులు సీహెచ్ కృష్ణదాస్, ఏ.అమృతరావు ,లక్ష్మణచారి, డి.సుందర్‌రావు, చారి, బాబురావు, ఉపేందర్, వెంకన్న, రాధాకృష్ణ, కొండల్, నాగశంకర్, శ్రీను,ఇమామ్, తిరుపతిరావు, ఎం.ఆనందరావు, మండల పరిధిలోని గ్రామాలకు చెందిన గ్రామీణ వైద్యులు,సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన వారికి,విశిష్ట సేవలు అందించిన గ్రామీణ వైద్యులకు,సంఘం బాధ్యులను ఘనంగాసన్మానించి వారి సేవలను కొనియాడారు.




## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి





కామేపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త) :
గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేయాలని కామేపల్లి మండలం కొత్తలింగాల లక్ష్మీఫంక్షన్‌హాల్ లో మండల అధ్యక్షులు బండెల నాగేశ్వరావు,మండల ప్రధాన కార్యదర్శి లేతాకుల మహబూబ్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 24వ,వార్షికోత్సవ సభలో వక్తలు కోరారు.సర్కార్ సంక్షేమ పథకాలను అందించి ఆదుకోవాలని,సమస్యల పరిష్కార విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు,ఖమ్మం నగరంకు చెందిన ప్రముఖ వైద్యులు కూరపాటిప్రదీప్ కుమార్ అన్నారు.ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ శ్రావణి మహిళలకు అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు.అమ్మతనం కోసం ఇబ్బంది పడే ప్రతి ఒక్కరూ తమ హాస్పిటల్‌ను సంప్రదించాలని కోరారు.సంవత్సరం కాలంలో పిల్లలు అందని దంపతులు వెంటనే వైద్య సేవలు పొందాలని కోరారు.గ్రామాలలో ఆర్ఎంపీలు వైద్య సేవలు అందించే విధంగా ఆర్ఎంపీలకు సహాయ సహకారాలు అందించాలని గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.గ్రామీణ వైద్యులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కొరకు సంఘటితంగా పోరాడాలని పిలుపు నిచ్చారు

# ప్రజాపాలనకు ప్రజల అపూర్వ మద్దతు

- -పురపాలకంలో 10373 దరఖాస్తులు
- -క్షేత్రస్థాయి దరఖాస్తుల పర్యవేక్షణ ప్రక్రియ వేగవంతం
- -అర్హులైనవారందరికీ ఆరుగ్యారంటీలు వర్తిస్తాయి
- -ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీల అమలుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభించిందని ఇల్లెందు పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం ఆయన పురపాలక కార్యాలయంలో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ



కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడిస్తూ ప్రజాపాలనలో భాగంగా ఇల్లెందు పురపాలకం పరిధిలోగల 24వార్డుల నుంచి 10373 దరఖాస్తులు అందాయన్నారు. అత్యధికంగా 1వ వార్డు 500కుపైగా రాగా 10వ వార్డు నుంచి 240అత్యల్పంగా వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వచ్చి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అర్హులైన వారందరికి ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అందిస్తుందని స్పష్టం చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ఇల్లెందు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. దరఖాస్తు దారులెవ్వరూ పనులు చేయిస్తామంటూ వచ్చే వారిని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ మోసగాళ్లపై జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## యూటీఎఫ్ క్యాలెండర్,డైరీలను ఆవిష్కరణ ఎమ్మెల్యే అయిలయ్య



యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):
యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంలో ఎస్‌టీయుటీఎస్ రాష్ట్ర ఉపాధ్యాయసంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయు యాదాద్రి భోనగిరి జిల్లా అధ్యక్షులు కల్లూరి రమేష్, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి గణేశం, కలీముద్దీన్, ఇంద్ల శ్రీనివాస్, బకనగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, స్వీపర్ స్కావెంజర్‌లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, బబ్బూరి శ్రీధర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఫిషరీస్ సొసైటీ యాదాద్రి జిల్లా కన్వీనర్‌గా మత్స్యగిరి ముదిరాజ్

మోత్కూర్ (ప్రభాతవార్త):
ఆదివారం హైదరాబాద్ రెడ్ హిల్స్‌లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆవిర్భావ సభ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అధ్యక్షతన జరిగింది. మత్స్య రంగంలో తీసుకురావాల్సిన మార్పులు, మత్స్యకారుల చైతన్యం కోసం రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఫిషరీస్ సొసైటీ 33 జిల్లా కన్వీనర్లకు పిట్టల రవీందర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. యాదాద్రి భువనగిరి




జిల్లా కన్వీనర్‌గా మోత్కూర్ మత్స్య పారిశ్రామిక సొసైటీ ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి ముదిరాజ్‌ని నియమిస్తూ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ.. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కమిటీల ఏర్పాటు, మహిళా సొసైటీల ఏర్పాటులో తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేరుస్తానని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్, సొసైటీ ప్రధాన కార్యదర్శి ఈటల వెంకటేశ్వర్లుకు కోమటి మత్స్యగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

మోత్కూర్ (ప్రభాతవార్త):



ఈనెల 9, 10 తేదీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగే సీపీఎం పార్టీ జిల్లా స్థాయి నాయకత్వ, శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యాలని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రకటన ద్వారా కోరారు. ఆయన ప్రతికాప్రతినిధులతో మాట్లాడుతూ.. రెండు రోజులు జరిగే ఈ శిక్షణా తరగతుల్లో, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమీక్ష, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించటంతో పాటు, ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో, వస్తున్న మార్పులకు అనుగుణంగా పార్టీ నాయకత్వంలో రాజకీయ, సైదాంతిక, స్థాయిని నిర్మాణ పని పద్ధతులను మెరుగు పరిచే విధంగా, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించటం జరుగుతుందని తెలిపారు.

## వైన్స్ చోరీ కేసు చేదించడంలో పోలీసుల కృషి అభినందనీయం

రాజాపేట (ప్రభాతవార్త):
రాజాపేట మండల పరిధిలోని పొట్టిమర్రి చౌరస్తాలో గల వైన్స్‌లో గత రెండు రోజుల క్రితం జరిగిన చోరీ కేసులో దుండగులను గుర్తించడంలో పోలీసుల కృషిని అభినందిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసు బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సంఘటన జరిగిన 24 గంటల్లోనే యాదాద్రి డివిజన్ ఏసీపీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో వేగవంతంగా దర్యాప్తు చేసి అంతరాష్ట్ర ముఠాను పట్టుకోవడం అభినందించదగ్గ పరిణామం అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేర రహిత సమాజ నిర్మాణం కోసం పోలీసులు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల, గంజాయి మాఫియా పట్ల పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐరేని నవీన్, భూపతి బాలరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మారోజు వెంకటేష్, గుర్రం రూపేష్, భూక్య మధు తదితరులు పాల్గొన్నారు.

## బోధి ధర్మ యోగ అసోసియేషన్ వెబ్సైట్‌ని ప్రారంభం

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):
భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్థ యొక్క వెబ్సైట్‌ను ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. కుంభం అనిల్ మాట్లాడుతూ.. 'ప్రజల ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరమని, సంస్థ ద్వారా శిక్షణ కాకుండా సామాజిక సేవలు అందిస్తున్న సంస్థ సభ్యులను అభినందించారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్, యోగ శిక్షకురాలు సంధ్య, కాశీనాథ్ ఎమ్మెల్యేని శాలువా కప్పి సన్మానించారు.




## మాలమహానాడు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం

కొత్తగూడెం, జనవరి 7 - (ప్రభాతవార్త):



ఏజెన్సీ ప్రాంతంలోని ఓసీ, బీసీ, ఎస్సీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ కారానయలయంలో మాలమహానాడు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు తుంపురు శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వక్తలు మాట్లాడారు. ఏజెన్సీలో వందేళ్లుగా నివసిస్తున్నటువంటి గిరిజనేతరులైన తమకు ఈ ప్రాంతంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా ఎలాంటి రాజ్యాంగ పరమైన హక్కులు, విద్యా, ఉపాధి అవకాశాలు లేకుండా జీవిస్తున్నారని, దేశంలో పుట్టిన ప్రతీ పౌరుడికి రాజ్యాంగ హక్కులు ఉన్నాయని, ఆ హక్కుల కోసమే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో రమణారెడ్డి, వాసిరెడ్డి మురళి, ఆంతోటి నాగేశ్వరరావు, తుంపురు శివ, ముదిగొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తోగ్గూడెం, కమలాపురం గ్రామాల్లో వైద్యశిబిరాలు

ములకలపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త :



మండల పరిధిలోని జగన్నాథపురం పంచాయతీ తోగ్గూడెం, కమలాపురం గ్రామాల్లో ఆదివారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. తోగ్గూడెంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించగా కమలాపురంలో శ్రీగౌరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం జరిగింది. తోగ్గూడెంలో 110 మందికి కంటి పరీక్షలు చేసి 45 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసి 20 మందికి కంటి ఆపరేషన్లు గుర్తించి త్వరలో ఆపరేషన్లు చేస్తామని క్లబ్ నిర్వాహకులు కేదారేశ్వరరావు తెలిపారు. ఈ శిబిరంలో క్లబ్ కార్యదర్శి రేపాక ప్రసాదరావు, క్లబ్ ట్రెజరర్ ఎం.డి.రంజాన్, క్లబ్ సభ్యులు పాండు రంగాచారి, కుంజా జగన్, అనుమల శ్రీనివాసరావు, మడకం సంతోష్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా కమలాపురంలో ఎస్సై రాజమౌళి, ఎంపీపీ మట్ల నాగమణిలు శిబిరాన్ని ప్రారంభించారు. మారుమూల గిరిజన గ్రామాలను ఎంచుకుని ఉచిత వైద్యశిబిరం నిర్వహించడాన్ని ఆసుపత్రి నిర్వాహకులు సోమరాజును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో సర్పంచ్ గొల్ల పెంటయ్య, వైద్యులు రాజు, తేజస్విని, ఆసుపత్రి మేనేజర్ భీమన్న, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు క్రాంతి, సోయం చిన్నారి, ముదిగొండ శ్రీనివాస్, పత్తిలాల్, సోంపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జూలూరుపాడు, జనవరి 7 - (ప్రభాతవార్త):



మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం జరిగిన రోడునడ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి... అనంతారం గ్రామానికి చెందిన పూనెం నాగేశ్వరరావు (30) పనిమీద కాకర్లకు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా అనంతారం గ్రామంలో పనిచేస్తున్న జేసీబీ బైక్‌ను ఢీ కొట్టడంతో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నాగేశ్వరరావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

కొత్తగూడెం క్రైం, జనవరి 7 - (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని మధురబస్తీలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బాధితుడు సాయికుమార్ ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం జరిగిన మంటలు చెలరేగి రేకుల ఇల్లుతో పాటు ఇంట్లో ఉన్న సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రూ.2 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించి ఉంటుందని ఫైర్ స్టేషన్ అధికారులు పేర్కొంటున్నారు.

## వైభవంగా అయోధ్య రామ మందిరం అక్షితలు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, జనవరి 7 - (ప్రభాతవార్త):



మండలంలోని తెలగరామవరం గ్రామంలో ఆదివారం అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన పవిత్ర పూజిత అక్షితలను గ్రామంలోని శ్రీ రామమందిరం, సమ్మక్క సారక్క, ముత్యాలమ్మ అమనవార్ల గుడి దగ్గర పూజలు చేసి భక్తులు అందరూ ఊరేగింపుగా జై శ్రీరాం అంటూ నినాదాలు చేసి ప్రతీ ఇంటికి వీటిని పంపిణీ చేశారు. ఈ నెల 22వ తేదీన జరిగే ప్రతిష్టా మహోత్సవ వివరాలు గ్రామస్తులు అందరికీ తెలిపారు. మహిళలు ప్రతీ ఇంటి ముందు హారతి ఇస్తూ అక్షితలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చావాల శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, మిరానయల వెంకటేశ్వర్లు, చావల పురుషోత్తం, చంద్రగిరి హరికృష్ణ, తోట చలపతి, దాసరి సంపత్, పుల్లారావు, మహేష్, సురేష్, వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అయోధ్య అక్షితలు పంపిణీ

పాల్వంచ, జనవరి 7 - (ప్రభాతవార్త):

అయోధ్యలో రామమందిరం అక్షితలు పంపిణీ కార్యక్రమాన్ని పాల్వంచ పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేళతాళాలతో ఇంటింటికి తిరుగుతూ వీటిని పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, వీహెచ్‌పీ నాయకులు, ప్రముఖులు పట్టణంలోని నవభారత్ కాలనీ, పాతకోయతండా, పాత పాల్వంచ, సాయినగర్ కాలనీ, గట్టాయిగూడెం, కేటీపీఎస్ 5వ దశ కాలనీ, టీచర్స్ కాలనీల్లో వీటిని అందించారు.



## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నేడు (సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల కంప్యూటరీకరణ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నమై ఉండటంవల్ల అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండరని తెలిపారు. కావున ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రజలు గమనించి నేటి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన ప్రజలను కోరారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కొన్నె సర్పంచ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామం బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొన్నె సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్‌తోపాటు మాజీ సర్పంచ్ చెవిటి ఆనందం ఇరువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## పెంబర్తిలో కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

జనగామ రూరల్, జనవరి 7 (ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని జనగామ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జనగామ మండల నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా బండ్రు సిద్ధులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆత్మకూరు భానుచందర్‌తోపాటు కార్యవర్గంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం కొండల్‌రెడ్డి, రేపాల కోటేశ్వరరావు, అంబాల సంపత్, సంకటి యాదగిరి, గోదల వంశీధర్‌రెడ్డి, ఆత్మకూరి స్వామి, బుర్రి కరుణాకర్, గొలుసుల దుర్గాచలం, ఒగ్గు ఆంజనేయులు, గోనెల సమ్మయ్య, డి.రామ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌వీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎల్లయ్య

పాలకుర్తి, జనవరి 7 (ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టీఆర్‌వీఎస్) జనగామ జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య నియామకమయ్యారు. నియామక ఉత్తర్వులను సంఘం జిల్లా అధ్యక్షులు వడిగం ఆంజనేయులు ఆదివారం అందచేశారు. తన నియామకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ మున్నా, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ నయీం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు కు ఎల్లయ్య కృతజ్ఞతలు తెలియచేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016అమలుకు, దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమంకోసం సాగే పోరాటాలు, ఉద్యమాలలో కృషిచేస్తానని, జిల్లాలో ప్రధాన భూమిక పోషిస్తానని ఎల్లయ్య తెలిపారు.

## కేయూ ఏఆర్ కిష్టయ్య సస్పెండ్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 (ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆడిట్ విభాగంలోని అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.కిష్టయ్య ఒక పాల కాంట్రాక్టర్ నుంచి రూ.50వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టుచేసి ఏసీబీ కోర్టు హైదరాబాద్‌లోని మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ 14రోజుల రిమాండ్ విధించారు. అనంతరం కిష్టయ్యను ఏసీబీ పోలీసులు చంచల్‌గూడా జైలుకు తరలించారు. పోలీస్‌వారి అరెస్ట్, మెజిస్ట్రేట్ రిమాండ్ ఆధారంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.కిష్టయ్యపై శాఖాపరమైన చర్యలలో భాగంగా ఏసీబీ డీఎస్పీ రేడియో మెస్సేజ్ ఆధారంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ విధుల నుంచి ఎస్.కిష్టయ్యను వైస్‌ఛాన్సలర్ ఆదేశానుసారం సస్పెండ్ చేయడం జరిగిందని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీని వాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శాఖాపరమైన తదుపరి చర్యలు కోర్టు యొక్క ఉత్తర్వులపై ఆధారపడి ఉంటాయని రిజిస్ట్రార్ తెలిపారు.

# ఐడీవోసీ పరిధిలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

కొత్తగూడెం, జనవరి 7 - (ప్రభాతవార్త): రామవరంలోని సాధన గ్రౌండ్స్‌లో ఐడీవోసీ ప రిధిలోని ఉద్యోగులు నాలుగు జట్లుగా ఏర్పడి ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ప్రతీరోజు పని ఒత్తిడిలో ఎంతో బిజీగా ఉండే ఉద్యోగులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. కలెక్టర్ పేషీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆర్అండ్‌బీ సిబ్బంది, జిల్లా పంచాయతీ సిబ్బంది మధ్య ఈ పోటీ జరిగింది. ఎంత ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ పోటీల్లో విజేతగా జిల్లా పంచాయతీ సిబ్బంది నిలిచారు. రెండవ విజేతగా కలెక్టర్ పేషీ జట్టు నిలిచింది. జిల్లా పంచాయతీ జట్టు కెప్టెన్‌గా విక్రం, కలెక్టర్ పేషీ జట్టు కెప్టెన్‌గా దినేష్‌లు బహుమతులు అందుకున్నారు.






## జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

**- అఖిలపక్ష సమావేశం**

జూలూరుపాడు, జనవరి 7 - (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో ఉన్న ఉప మార్కెట్ యార్డును శాశ్వత వ్యవసాయ మార్కెట్‌గా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... ఏన్కూరు మార్కెట్‌కు అనుసంధానంగా జూలూరుపాడు కేంద్రంలో ఉన్నఉప మార్కెట్ యార్డును ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ నుంచి విడగొట్టి తక్షణమే జూలూరుపాడులో శాశ్వత మార్కెట్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన 11 ఎకరాల్లో షెడ్లు నిరమనమంచాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవ చూపి శాశ్వత మార్కెట్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, బానోత్ ధర్మ, నరేష్, వల్లోజి రమేష్, వడ్డే వెంకటనారాయణ, ఏదులాపురం గోపాలరావు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన నూకల రంగారావు

పాల్వంచ, జనవరి 7 - (ప్రభాతవార్త):



ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని మదిర క్యాంపు కార్యాలయంలో పాల్వంచపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లోగాని మురళి, ఒలపల్లి రాంబాబు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

కొత్తగూడెం, జనవరి 7 - (ప్రభాతవార్త): వైద్య ఆరోగ్య, కుటుంబ సక్షేమశాఖ కమీషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్టీ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ పిలుపు మేరకు బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. డీఎంహెచ్‌వో శిరీష అవినీతి అక్రమాలు, దుర్వినియోగం తదితర అంశాలపై ముట్టడి జరగనుందని అన్నారు. అసలైన అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని, అక్రమ నియామకాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మోహన్‌నాయక్, కేశవ్ నాయక్, కుశ, రాందాస్ నాయక్, వస్రాం నాయక్, కుమార్ నాయక్, నగేష్, భద్రు నాయక్‌లు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎస్పీని సన్మానించిన వ్యాపారస్తులు

కొత్తగూడెం, జనవరి 7 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం పట్టణ చిరు వ్యాపారులు, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో కన్వీనర్ మొరిశెట్టి భవానీ ప్రసాద్, కో కన్వీనర్ తాటిపల్లి శంకర్‌బాబుల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. పల్లపుఉతు శ్రీనివాస్, గునిపాటి ఆనంద్, మొరిశెట్టి అనీష్ కుమార్, త్రీటౌన్ సీఐ వడ్డేపల్లి మురళి, సభ్యులు ఆబీద్, అనూఫ్ ఖండేల్వాల్, వ్యాపారస్తులు కంభంపాటి రమేష్, దోసపాటి రాము, పల్లపోతు చిన్నసాయి, మొరిశెట్టి నరసింహారావు, అత్తులూరి రమేష్, బాసిత్, వల్లభ్‌దాస్ నారాయణ, కొదుమూరి శ్రీనివాసరావు, కొల్లా నరసింహారావు, డాక్టర్ నరేంద్రుల పూర్ణచందర్‌రావు, ఉపేందర్, కూరా శ్రీధర్, పలివెల సాంబశివరావు, అన్నవరపు శాసయం, పాటిబండ్ల రామారావు, అన్నవరపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల చెక్కు

ములకలపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన ముదిగొండ సాగర్ గత ఏడాది ఏప్రిల్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సాగర్ కుటుంబాన్ని జనసేన రాష్ట్ర అధ్యక్షులు వేమూరి శంకర్‌గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రధరం రాజలింగంలు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సాగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబసభ్యులకు రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పొడిచేటి చెన్నారావు, కందుకూరి వినీత్, ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం, సహాయ కార్యదర్శి బొక్కా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గరికే రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం: కొత్వాల

పాల్వంచ, జనవరి 7 - (ప్రభాతవార్త):



ఆటో కార్మికులు గత నెల రోజులుగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆటో కార్మికుల సమస్యలపై పాల్వంచ దమ్మపేట సెంటర్‌లోని శ్రీనివాస ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శన నిర్వహించారు. దమ్మపేట సెంటర్ నుంచి పాత పాల్వంచలోని కొత్వాల ఇంటి వరకు ప్రదర్శనగా వెళ్లి ఆయనకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు చెన్నూరి రాము, మంద మురళి, భాస్కరరావు, శ్రీనివాసరావు, జానీ, అనీల్, గిరి, మున్నా, కొచ్చర్ల విజయ్, రాంబాబు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారూ... నియోజకవర్గంలో మద్యం సిండికేట్‌పై మీ వైఖరి ఏంటి

**- పదేళ్ల భూ కబ్జాలపై చర్యలు తీసుకుంటారా**

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్**

పాల్వంచ, జనవరి 7 - (ప్రభాతవార్త): కొత్తగూడెం, పాల్వంచ, రామవరం, సుజాతనగర్ తదితర ప్రాంతాల్లో మదనయం వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పడి నిర్వహిస్తున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై ఎమ్మెల్యే కూనంనేని వైఖరి ఏంటో తెలపాలని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రశ్నించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవరనంలో మద్యం సిండికేట్‌ల విచ్చలవిడిగా నడుస్తోందని,



ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారని, మామూళ్లకు అలవాటు పడిన అధికారులు ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తారని ఆరోపించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని కొత్తగూడెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయని, పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం అడ్డుపెట్టుకొని విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడానడరని, ఆ భూకబ్జాలకు వ్యతిరేకంగా ఒక్క బీఎస్పీ పార్టీ మాత్రమే పోరాటం చేస్తూ ముందుకు సాగిందని గుర్తు చేశారు. పాల్వంచ పట్టణ అభివృద్ధికి వెంటనే మున్సిపల్ ఎన్నికలు జరిపించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, సందేలా సందీప్‌లు పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన రజాక్

కొత్తగూడెం, జనవరి 7 - (ప్రభాతవార్త):



సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బలరాంను ఐఎన్‌టీయూసీ నేత ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్తగూడెం వచ్చిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మద్దతు



కొత్తగూడెం, జనవరి 7 – ప్రభాతవార్త:

ఏరియాలో సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీస్‌లో కార్యవర్గ సభ్యులచే మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ... ఏరియా మొత్తంలో మైనార్టీ ఎంప్లాయిస్ 350 మంది పనిచేస్తున్నారని, మీరందరి కోరిక మేరకు రాజాక్ గత పది సంవత్సరాల నుంచి ఏరియాలో కులమతాలకు అతీతంగా అందరికీ అన్ని సందర్భాల్లో అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ వారి సమస్యలపై గళం విప్పుతు సమస్యల పరిష్కారం కోసం పలు కార్యక్రమాలు చేయడమే కాకుండా వారి ఇంటి సభ్యుడిగా మన్ననలు పొందడం జరిగింది. అనుభవం ఉన్న నాయకుడు అన్ని రంగాల్లో విషయ పరిజ్ఞానం కలిగి కార్మిక మిత్రులందరికీ న్యాయం చేసే విధంగా సేవ చేయడం జరిగింది. ఇలాంటి నాయకుడికి సముచిత స్థానం కల్పించాలని ఐఎన్‌టీయూసీ అధిష్టానాన్ని కోరడం జరుగుతుంది. అంతేకాకుండా రేపు జరగబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో మహనమద్ ఆసిఫ్, షకీల్, అజీమ్, గౌస్, సత్తార్, నయీం, గౌస్, అక్బర్, సలీం అతహర్, అనీఫ్ పాల్గొన్నారు.



## కంపెనీ స్థాయి క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్

కొత్తగూడెం, జనవరి 7 – ప్రభాతవార్త:



రుద్రంపూర్ ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో ఆదివారం నూతన సీఎండీ బలరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్11, డైరెక్టర్స్ 11 టీమ్‌ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో డైరెక్టర్లు 11 టీం మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లకు 57 పరుగులు చేశారు. ఆ లక్ష్యాన్ని చైర్మన్11 జట్టు చేదించి గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డిలు జీఎంలతో కలిసి ఆడారు. మూడో ప్లేస్‌లో రామగుండం రీజియన్, కార్పోరేట్– మణుగూరు జట్ల మధ్య జరిగింది. ఇందులో కార్పోరట్ – మణుగూరు జట్టు విజయం సాధించింది.




## కల్పవృక్ష నారసింహ సాలగ్రామాన్ని దర్శించిన సినీతార మాధవీలత

**-ఏకాదశిని పురస్కరించుకొని కల్పవృక్ష నారసింహ సన్నిధిలో లక్ష తులసి అర్చన**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాక వివిధ ప్రాంతాల నుండి భక్తుల రాకతో సందడిగా మారిన భద్రాద్రి దివ్య క్షేత్రంలోని గో గోవింద కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం. ఇక్కడ కొలువై ఉన్న సాలగ్రామమూర్తి కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామి. ఇక్కడ ఏది కోరితే అది జరుగుతుందని భక్తుల విశ్వాసం. కోర్కెలు తీర్చే కల్ప వృక్షనారసింహ సాలగ్రామ మూర్తి వైభవాన్ని తెలుసుకున్న ఎంతోమది విఐపిలతో పాలుగా సాధారణ భక్తులు సైతం ప్రతినిత్యం భద్రాద్రి దివ్య క్షేత్రానికి రావడం కల్ప వృక్ష నారసింహునికి ముడుపులు కట్టుకొని సాలగ్రామ తీర్థాన్ని స్వీకరించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఆదివారం సినీ నటి మాధవీలత కల్ప వృక్ష నారసింహ సాలగ్రామాన్ని దర్శించి విశేష పూజల్లో పాల్గొని సాలగ్రామానికి ముడపులు కట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కల్ప వృక్ష నరసింహ మూర్తి చాలా మహిమలు గలదని, గతంలో నేను అయోధ్యలో రామ మందిరం దిగ్విజయంగా పూర్తి కావాలని ఇక్కడ ముడుపులు కట్టుకున్నానని, కోరిక నెరవేరినందుకు స్వామిని మరోసారి దర్శించుకోవడానికి ఈ భద్రాద్రి దివ్య క్షేత్రానికి రావడం జరిగిందని అన్నారు. అలానే ఇక్కడ క్షేత్రంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఎంతో మహిమాన్వితమైన శక్తి కలవాడని, అవకాశం ఉంటే కల్పవృక్ష నారసింహ దర్శనం కొరకు మళ్ళీ మళ్ళీ ఈ భద్రాద్రి దివ్య క్షేత్రానికి వస్తానని అన్నారు. సాలగ్రామ దర్శనానికి వచ్చిన మాధవీలత బృందానికి ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్పవృక్ష నరసింహ ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి, సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 7 – ప్రభాతవార్త:

స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో కామర్స్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) చింతా శారదకు ఉస్మానియా యూనివరినసటీ డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసింది. ప్రొఫెసర్ గంగాధర్ (డీన్ ఆఫ్ కామర్స్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్) పర్యవేక్షణలో 'సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియాలో చట్టపరంగా స్వచ్ఛందంగా తీసుకుంటున్న టువంటి భద్రత ప్రమాణాలు – ఒక పరిశీలన' అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథం సమర్పించినందుకు గాను డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న ప్రిన్సిపాల్‌ను జీఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ మిస్ నికోలస్, అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



## ముస్లీం సోదరులకు అండగా ఉంటా

**-మణుగూరు మండలంలో మసీదు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7 ః



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ముస్లీంలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, పినపాక నియోజకవర్గంలోని ముస్లీం సోదరులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ముస్లీంలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లీం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జిల్లాకు 32 బంగారు పతకాలు



కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 7 – ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా నుంచి 23 మంది మాస్టర్స్ పాల్గొనగా 32 బంగారు పతకాలు, 11 వెండి పతకాలు, 2 కాంస్య పతకాలు సాధించారు. బంగారు, వెండి పతకాలు గెలిచిన వారు మాత్రమే పూణేలో ఫిబ్రవరి 13 నుంచి 17వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హులు. జిల్లానుంచి పాల్గొన్న అందరూ 23 మంది అర్హత సాధించారు. వీరిని జిల్లా జనరల్ సెక్రటరీ సముద్రాల శ్రీనివాస్ అభినందించారు.

## మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

పినపాక, ప్రభాతవార్త, జనవరి 7 ః



మండలంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని జానంపేట, భూపతిరావుపేట గ్రామాల్లో మంచినీటి పైపులైన్ లీకేజీ సమస్యలు పరిశీలించి వెంటనే మరమ్మత్తులకు చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడా పైపులైన్ లీకేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు సిబ్బంది గ్రామ పంచాయతీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. విధులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సెలవు రోజు అయినప్పటికీ ఎంపీవో గ్రామాల్లో పర్యటించి పైపులైన్ లీకేజీ సమస్య పరిష్కరించినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు నాగిని, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ముస్తాఫా అనుచరుల అరాచకాలను అణచివేయాలి**

**విలేఖరుల సమావేశంలో బాధితుల ఆవేదన**



ఖమ్మం,జనవరి 7, ప్రభాతవార్త : ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్‌లో కిరాయికి నివాసముంటున్న మాపై కొందరు దుండగులు దాడి చేశారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని షేక్ సమీరా పోలీసులకు ఆదివారం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షేక్ సమీరా మాట్లాడుతూ... గట్టయ్య సెంటర్‌లోని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజుకు చెందిన ఇంటి నెంబర్ 15-16-152లో గత 5సంవత్సరాలుగా కిరాయికి నివాసముంటున్న మాపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్తఫా అనుచరులు శనివారం సాయంత్రం ఇంటిపై దాడి చేసి వస్తువులన్నీ బయటపడేసి మమ్ములను కొట్టారని ఆరోపించారు. నా భర్త అబ్బాస్ అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్నారని, భర్త లేని సమయంలో మహిళలు అని కూడా చూడకుండా దాడిచేశారని ఆరోపించారు. మగవారు ఇంట్లో లేని సమయంలో మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించి భౌతికంగా దానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశామని, దాడిచేసిన వారిపై కేసు నమోదు చేశారని తెలిపారు. జిల్లా అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రషీద్, మహబూబీ, షేక్ అబ్దుల్‌పాషా, ఎస్‌కె నాగూర్ ఇమామ్‌పాషా, జమాల్‌బి, అతిమా, రసూల్‌బి, రజియా, ఖాసీం, మస్తాన్, బీఆర్ఎస్ నాయకురాలు షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.






## 33ఏళ్ళ తర్వాత అపూర్వ కలయిక...

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు**

ఖమ్మం విద్యావిభాగం,జనవరి 7, ప్రభాతవార్త : ఖమ్మం నగరంలోని కొలిపాక ఫంక్షన్ హాల్‌లో కామేపల్లి మండలం కొమ్మినేపల్లి హైస్కూల్‌లో 1990-91బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 33ఏళ్ళ తర్వాత కలుసుకున్న స్టూడెంట్స్ ఆనాటి ఉపాధ్యాయులను ఆత్మీయ సమ్మేళనంకు కస్నన్‌బాబు, శంకరయ్య, రాజారావు, సీతాకుమారి, చంద్రశేఖర్‌లను అతిథులుగా ఆహ్వానించి పుష్పాంజలితో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను, ప్రస్తుతం ఎవరెవ్వరు ఎక్కడెక్కడ స్థిరపడ్డారు.... ఎవరెవ్వరు ఏ వృత్తులో ఉన్నారని ఒకరినొకరు అడిగి ఆత్మీయ, ఆప్యాయతను పంచుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు వెంకటాచారి, ముత్తయ్య, శ్రీనివాస్, బిక్షయ్య, రామారావు, రవి, జానీ, సత్యనారాయణ, సీతారాములు, మురళి కృష్ణ, అన్నపూర్ణ, సామ్రాజ్యం, రజని, అనిత, మాధవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆదివాసీ కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త: ఆదివాసీ కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో భాగంగా భద్రాచలం మార్కెట్ సెంటర్ నందు అమరవీరులకు నివాళులు అర్పించి సంఘం జెండాను ఆదివాసీ కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు ముర్ల రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఉధృతమైన ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో ఆదివాసీలకు కల్పించిన హక్కులు అమలు చేయటంలో అన్ని ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. అంతరించిపోతున్న కొండరెడ్డి జాతిని రక్షించుకోవటానికి కొండరెడ్లు పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెచ్చెల భవాని, సీనియర్ ఆదివాసీ నాయకులు పూనెం శీరభద్రం, ఆదివాసీ నాయక పోడు సేవ సంఘం నాయకులు జగ్గా పుల్లయ్య, భద్రాచలం ఆదివాసీ సమితి అధ్యక్షులు పూనెం కృష్ణ, గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు కుంజా శ్రీను, భద్రాచలం ఆదివాసీ సమితి కార్యదర్శి పాయం రవి వర్మ, సొందె రవి, సూట్రు రామారావు రెడ్డి, వాల్ల రామకృష్ణారెడ్డి, ముర్ల ఉమాదేవి, కదల నవీన్ రెడ్డి, ముర్ల రాము రెడ్డి, కారకాల రామిరెడ్డి, భాగ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర మొదటి మహాసభను జయప్రదం చేయండి




**-జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమర్లపూడి అప్పారావు, పగిడి కత్తుల రామదాస్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: జనవరి 28న వనపర్తిలో తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) రాష్ట్ర మొదటి మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిలుపునిచ్చారు. ఆదివారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు అమరలపూడి అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ.. మహాసభల ద్వారా కార్మిక వర్గం తమ హక్కులు సాధించుకోవడంలో కార్మికుల సంఘటితమై పాలకవర్గాలు పై పోరాటాలు నిర్వహిస్తే పాలకవర్గాల మెడలు వంచి తమ హక్కులను సాధించుకుంటారని, పోరాట స్ఫూర్తిని కార్మిక వర్గం ఈ మహాసభల ద్వారా నేర్చుకుంటారని, కావున జిల్లాలో అత్యధిక సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయగలరని అన్నారు. అంతేకాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేసిన కాలంలో వేతనాలు నిలిపివేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమ్మె కాలపు వేతనాలు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మేగడ సైదులు, కత్తుల బిక్షం, ఎస్ఎ. అక్బర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త: ఆదివారం ఆల్ పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం వద్ద ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ 2024ని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం డాక్టర్ వెంకట్‌రావు మాట్లాడుతూ.. పెన్షనర్ల యొక్క సమస్యలు, వారి యొక్క జీవోలు తదితర అన్ని విషయాలు కూలంకషంగా డైరీ యందు పొందుపరచబడి ఉన్నవి కావున ఈ డైరీని ప్రతి పెన్షనరు తీసుకోవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని, ఈ డైరీలో అనేక విషయాలను పొందుపరచడం వలన ప్రతి పెన్షనర్‌కి కరదీపికగా ఉపయోగపడుతుందని, కావున తప్పనిసరిగా ప్రతి పెన్షనరు చేతిలో ఉంచుకొనుట ఎంతైనా అవసరమని వ్యాఖ్యానించారు. మీ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా మీ వెన్నంటి ఉంటానని తెల్లం వెంకట్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, డి.కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎం.వి.ఎస్.ఎస్.నారాయణ, వంపనా సత్యనారాయణ, టీ.శివప్రసాద్, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, సుబ్బయ్య, రాజబాబు, మురళీకృష్ణ, బి.రాజు, బందు నరసింహారావు, ఐలయ్య, జీసిసి కోటేశ్వరరావు, వి.బద్రీనాథ్, ఏటకాని సత్యనారాయణ, ముత్తయ్య, ముత్తయ్య, ఆర్టీసీ డిఎస్ఎన్ రెడ్డి, నాళం సత్యనారాయణ, ముక్కా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ రైతులను మోసం చేస్తే ప్రతిఘటిస్తాం -ఏఎస్పీ, ఏవీఎస్‌పీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాచలం ఏజెన్సీలోని ఆదివాసీ రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే విషయంలో దళారులు పలు మోసాలకు పాల్పడుతున్నారని ఆదివాసీ రైతులను మోసం చేస్తే ప్రతిఘటిస్తామని, ఏఎస్పీ, ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర హెచ్చరించారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఆ సంఘ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుదొర మాట్లాడుతూ .. రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న దళారీ వ్యాపారస్తులు దుమ్ముగూడెం మండలంలోని అమాయక ఆదివాసీ రైతులను వివిధ రూపాల్లో మోసం చేస్తున్నారని, కాటా నుండి పంట కొనుగోలు చేసే విషయంలో, రేటు విషయంలో రైతులను మోసం చేస్తున్నారని, మోసాలను ఆపకపోతే తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు కూడా దళారీ వ్యాపారస్తులు చేస్తున్న మోసాలను కట్టడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రేసు ఆదినారాయణమూర్తి, కొర్సా రామచంద్రయ్య, రేసు వీరస్వామి, రామారావు, కారం గోపాల్‌రావు, బుగ్రయ్య, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామ అక్షింతలతో శోభయాత్ర

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7 :



మణుగూరు మండలంలో ఆదివారం శ్రీరాముని అక్షింతలతో శోభ యాత్ర నిర్వహించారు. మండలంలోని రామానుజవరం, కొండాయిగూడెం, శ్రీకృష్ణాపురం గ్రామాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని పూజిత పవిత్ర అక్షింతలతో శోభ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు, బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన పీఠంలో ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7 :



మణుగూరు మండలం జయశంకర్‌సార్‌నగర్‌లోని శ్రీఅనంతసద్గురు ఆత్మభోదనామృత గాయత్రి జ్ఞానపీఠం నందు నిర్వహించిన గాయత్రి యజ్ఞంలో ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత గీత ధర్మ ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో తులసీ మాత, గోపూజ, గీతా పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఓం కార జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మ కర్త అక్కినేపల్లి వసంతాచార్యులు, వసంతాచార్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న ఉచిత కంటి పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7 :



ఈ నెల 9న పగిడేరు గ్రామంలో మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించ నున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు తెలిపారు. కంటి పరీక్ష కేంద్రాన్ని పగిడేరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్నట్లు కంటి వైద్యులు డాక్టర్ సంజీవరావు పరీక్షలు నిర్వహిస్తానరని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

**డయాబెటిక్ పరీక్షలు :**మణుగూరు పట్టణంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్, బీపీ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ దుస్సా సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ గాజుల రమేష్‌కుమార్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్న వారిని వెంటనే ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పీకేఓసీ-2 సైట్ ఆఫీసుకు బస్సు సౌకర్యం కల్పించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ–2 కొత్త సైట్ ఆఫీసుకు బస్సు సౌకర్యం కల్పించాలని సీఐటీయూ ఏరియా బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పీకేఓసీ–2 కొత్త సైట్ ఆఫీసు, వర్కుషాపులను యాజమాన్యం తరలిస్తుందని ఈ క్రమంలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తే ఓసీ–2, పంచ్‌ఎంట్రి కార్మికులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ అంశంపై ఏరియా అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రసాద్, లక్ష్మణ్‌రావు, రాంమూర్తి, ఈశ్వర్‌రావు, శ్రీకాంత్, సుమన్, భిక్షపతి, బుచ్చిరెడ్డి, రాజు, ప్రభాకర్‌రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫాం ఇవ్వాలి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫాం ఇవ్వాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ అధ్యక్షులు మంగీలాల్, రామఅవతార్, సుధాకర్, ప్రభాకర్, భరత్, శ్రీను, వాసు, రబ్బానీ, ప్రవీన్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తుల ఆన్‌లైన్

**-పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు**

పినపాక, ప్రభాతవార్త, జనవరి 7 :



అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన ధరఖాస్తులు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంల్లో ప్రజాపాలన ధరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి 14,500 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. మండలంలో ముమ్మరంగా ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## గోటి తలంబ్రాలు వలిచే కార్యక్రమాన్ని ప్రారంభించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి శ్రీరామనవమి కళ్యాణంలో ఉపయోగించే అక్షంతల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జంగారెడి గూడెంలో గల మద్ది ఆంజనేయస్వామి వారి దేవాలయంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎల్.రమాదేవి రైతులు పండించిన దేవస్థానానికి సమర్పించే వడ్లను గోటితో వలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో వెంట ఏఈవో భవాని రామకృష్ణ, దేవస్థాన అర్చకులు లింగాల రామకృష్ణప్రసాద్, కృష్ణమార్యులు ఉన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

పినపాక, ప్రభాతవార్త, జనవరి 7 :



మండలంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పర్యటించారు. ఆయన పర్యటనలో భాగంగా ఆయన తొలుత సింగిరెడ్డిపల్లి గ్రామంలో నాగమోక్షిత ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం మద్దుగూడెం గ్రామంలో వైద్య సేవల అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆసు సాయిబాబాను పరామర్శించారు. అక్కడే ఇటీవల మృతిచెందిన నీలం వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల రవీందర్‌రెడ్డి, శ్రీను, భిక్షపతి, అర్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భద్రాద్రి రాములవారికి విశ్వరూప సేవ

భద్రాచలం ప్రభాతవార్త:




భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో సోమవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రాములోరికి విశ్వరూప సేవ నిర్వహించనున్నారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే క్రతువు కావడంతో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా ఈనెల 12న కూడారై పాశురోత్సవం, 14న భోగి సందర్భంగా గోదా కళ్యాణం చేయనున్నారు. 15న సంక్రాంతిని పురస్కరించుకుని రథోత్సవం, 22న అయోధ్య రామాలయ ప్రారంభం సందర్భంగా ఇక్కడ ఎలాంటి ప్రత్యేక కార్యాక్రమాలు ఉంటాయన్నది వెల్లడి కావాల్సి ఉంది.

## సంక్రాంతి సందర్భంగా అందుబాటులో అదనపు బస్సులు

భద్రాచలం ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల కోసం భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి 45 అదనపు బస్సులు నడపనున్నట్లు డిఎం డి.రామారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు బస్సుల్లో సాధారణ చార్జితోనే ప్రయాణించవచ్చని తెలిపారు. రిజర్వేషన్ సదుపాయం కూడా ఉంటుందన్నారు. అదనపు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే వీలుందన్నారు. ఈనెల 10 నుంచి 15వ తేదీ మధ్యలో అదనపు బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :

రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం–2020 ప్రజలందరూ దీనిని తిరస్కరించాలని యూనివర్శిటీ రాష్ట్ర ఇన్‌చార్జి రెహమాన్ అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం–2020 తీసుకొచ్చారని విమర్శించారు. విద్య కార్పోరేటీకరణ, కాషాయీకరణ చయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని అన్నారు. దేశంలో జాతీయ విద్యావిధానం వల్ల దాదాపు 90శాతం విద్యార్థులు నాణ్యమైన విద్యపొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం దూరం చసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్‌ఈపీ రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 12న ఛలో పార్లమెంట్ సందర్భంగా కేయూలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్‌యాదవ్, జిల్లా సమితి సభ్యులు కుశాల్, నాయకులు జ్యోతిక, అమూల్య, అజార్,కుమారన, రమేష్, హేమంత్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి



మహబూబాబాద్‌నెట్రసెంటర్,జనవరి7,(ప్రభాతవార్త)

తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని తెలంగాణ ఉద్యమ నాయకులు శంతన్‌రామరాజు అన్నారు. ఆదివారం సంబంధిత వినతిపత్రాన్ని ఎమ్మెల్యే మురళినాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శంతన్‌రామరాజు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన నాలాంటి ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు చీదరింపులు, చిత్కారాలే మిగిలాయన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉద్యమ ద్రోహులు పదవులు అనుభవిస్తుంటే మాలాంటి నిఖార్సైన ఉద్యమకారులు మాత్రం కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగామని విచారం వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణ నిరంకుశత్వానికి పాతరేసి మార్పు కోరుకున్న ప్రజలు, ఉద్యమకారులు ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో కీలకభూమిక పోషించారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని తద్వారా నిరాశ, నిస్పృహలతో ఉన్న ఉద్యమకారులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు సముచిత స్థానం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, సిరిపురం వీరన్న, గుంజె హన్మంతు, నారాయణ్‌సింగ్, గంగాధరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ శ్రీరామమందిర కలశం అక్షితలు



గార్ల, జనవరి7 (ప్రభాతవార్త):

అయోధ్య రామమంధిర ప్రాణప్రతిష్ట కమిటీ నుండి వచ్చిన కలశం అక్షింతలను మండలంలో మండల కేంద్రంలతో పాటు మండల పరిధి వివిధ గ్రామపంచాయితీ గ్రామాలలో ఆదివారం స్థానిక రామచంద్రస్వామి భక్తులు, ప్రముఖులు ఇంటింటికి పంపిణీ చేశారు. అయోధ్యలోని రామమంధిరంలోని ప్రాణప్రతి అయోధ్య రామమంధిరం ప్రాణప్రతిష్ట కమిటి నుండి వచ్చిన కలశం అక్షింతలు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భద్రపరిచి మండల కేంద్రంలో కలశం అక్షింతలను అయోధ్య రామమంధిర ప్రాణప్రతిష్ట అహ్వానకమిటి



సభ్యులు, ప్రముఖులు, భక్తులు కాషాయం, పసుపు, గంధం రంగు ప్రత్యేక దుస్తులు ధరించి డిజే, సన్నాయి మేళతాళాలతో ప్రధానపురవీధుల్లో కోలాటం నృత్యాలు చేస్తు జైశ్రీరాం.. జైశ్రీరాం రామనామ స్మరణాలతో మారుమ్రోగగా శోభయాత్ర నిర్వహించి అన్ని గ్రామపంచాయితీలకు పంపిణీ చేసిన విషయం విధితమే. ఆదివారం మండల కేంద్రం, వివిధ గ్రామాలలో కమిటి సభ్యులు, ప్రముఖులు, రామభక్తులు, అయ్యప్ప మాలధారణస్వాములు కలశం అక్షింతలను నెత్తినబూని ప్రదర్శనగా ఇంటింటికి తిరిగి జైశ్రీరాం అంటు అక్షింతలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రామభక్తులు, కమిటి సభ్యులు, ప్రముఖులు, తదితరులున్నారు.

## లోక కళ్యాణం కోసమే శ్రీరామమందిరం



మహబూబాబాద్,జనవరి7,(ప్రభాతవార్త)

అయోధ్యలో రామమందిర నిర్మాణం లోక కళ్యాణం కోసమేనని దళిత హిందు పరిషత్ నిర్వాహక్ జి.చిట్టిబాబు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీలు గుండ్లకుంట, రామన్నపేట, వేల్పుల సత్యం కాలనీ, గిరిజన తండాలో శ్రీరామ జాగరణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని పాటించి శ్రీరాముని సేవకు అంకితం కావాలన్నారు. ఈ నెల 15వరకు అక్షింతల పంపిణీ జరుగుతుందని, 22న అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి మందిర ప్రతిష్టాపన సమయంలో శ్రీరామనామాన్ని స్మరించాలన్నారు. ఆ రోజు సాయంత్రం ప్రతి హిందువు ఇంట్లో ఐదు దీపాలు వెలిగించి హారతులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు ఐరుకుల్ల లక్ష్మీ, సత్సంగ్ అధ్యక్షురాలు సుగుణ, పుచ్చకాయల రాజమ్మ, సుదర్శన్, భారతమ్మ, సాయిలక్క, ఉదయమ్మ, రామచంద్రు, ఉపేంద్ర, సరిత, సాంబయ్య పాల్గొన్నారు.

## తమ్ముడు మరణవార్త విని అక్క మృతి

మహబూబాబాద్‌రూరల్,జనవరి7,(ప్రభాతవార్త)



తమ్ముడి మరణవార్త విని అక్క మృతిచెందిన సంఘటన మండలంలోని పర్వతగిరి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఇబ్రహీం(65) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అక్క మృతదేహం వద్దకు చేరుకొని ఎడుస్తున్న క్రమంలో ఒక్కసారిగా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ ఇనుగుర్తి శ్యామ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అభయహస్తం ధరఖాస్తుల ఆన్‌లైన్‌కు ఆపరేటర్ల ఆహ్వానం

మహబూబాబాద్,జనవరి7,(ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం ధరఖాస్తులను ఆన్‌లైన్ చేయుటకై ఆసక్తిగల అభ్యర్థులు ల్యాప్‌టాప్ లేదా అందుబాటులో గల కంప్యూటర్‌లతో నేడు సోమవారం ఉదయం 8 గంటలకు మహబూబాబాద్ పురపాలక సంఘం కార్యాలయానికి హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ధరఖాస్తు ఆన్‌లైన్‌కి రూ.15 చెల్లించడం జరుగుతుందన్నారు.

## కన్నుల పండువగా శ్రీపుష్పయాగం

గార్ల, జనవరి7 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో తీరొక్క పుష్పాలతో శ్రీలక్ష్మీనారాయణ స్వామి,గోదాదేవిలకు శ్రీపుష్పయాగం కన్నుల పండువగా నిర్వహించారు. ధనుర్మాసోత్స వాలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు ముందుగా స్వామివారికి, గోదాదేవి అమ్మవారికి అభిషేకం జరిపించారు. వడ్డె వెంకటేశ్వర్లు ఈశ్వరమ్మ, వడ్డె రత్నకిషోర్ పల్లవి, వడ్డె ఉదయ్‌కుమార్ నాగరాణి, దంపతులు అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించగా గజపూలమాలలతో ఘనంగా అలంకరించారు. మేళతాళాలు,వేదమంత్రోత్స రణాలు, భక్తుల జయ, జయ ధ్వానాలతో పూజామండపంనకు వేంచేపుచేసినారు. ఈసందర్భంగా విష్ణు సహస్రనామార్చన, విష్ణు సహస్ర నామస్త్రోత్రములు, గోదా, విష్ణు, లక్ష్మీ అష్టోత్తరాలలతో, గోవింద నామార్చనలతో, గోవింద నామాలు భక్తులు భక్తిగా పఠించారు. వివిధ రకాల పూలతో స్వామివారి, అమ్మవారి వద్ద ఓంకారం, స్వస్తిక్, ఆకారాలలో పూలను పేర్చి వైభవంగా పుష్పయాగం జరిపించారు. అనంతరం ఆలయంలోని హనుమంతుడికి జక్కుల పాండురంగారావు, భక్తజన భజనమండలి సభ్యులు 41పర్యాయములు హన్‌మాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో భక్తులు కంఠం లక్ష్మీ, బేతి సరోజని, రమా, అధికసంఖ్యలో మహిలా భక్తులు, తదితరులున్నారు.




## భూ కబ్జాకు పాల్పడుతున్న సర్పంచ్,ఆమె భర్తపై చర్యలు తీసుకోండి



ఇల్లందు,రూరల్,జనవరి, (ప్రభాతవార్త)7:

గత ప్రభుత్వ హయంలో మండలంలోని వేములవాడ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణ ప్రాంతం వద్ద ఖాళీగా ఉన్న స్థలం స్థానికపల్లసముద్రం పంచాయతీ సర్పంచ్ తాటి చుక్కమ్మ,ఆమె భర్త తాటి బిక్షం కబ్జా చేసుకొని గిరిజనేతరులకు అమ్ముకుంటున్నరని స్థానిక డబుల్ బెడ్‌రూమ్‌నివాసస్తులు ఆరోపించారు.ఈ మేరకు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఇంటినిర్మాణల కోసం స్థలం లేకపోవటంతో 20 మంది లబ్ధిదారుల తల రూ.50 వేలు వెచ్చించి ఎకరం అరు గుంటల సల్థాన్ని కొనుగోలు చేసామన్నారు.ఇట్టిస్థలంలో ఇండ్ల నిర్మాణం పోను మిగిలిన స్థలంలో చిల్డ్రన్స్ పార్కుగాని,ఇతర అవసరాల నిమిత్తం ఉపయోగపడే విధంగ ఏదైన భవనాన్ని నిర్మాంచాలనుకోని వదలి వేయగా అట్టి స్థలాన్ని ఇప్పుడు మాదే అంటున్నరన్నారు.ఈ స్థలాన్ని దాదపు రూ.20లక్షలకు పైగా గిరిజనేతరుడైన శ్రీనువాసు అనే వ్యక్తికిఅమ్మాడన్నారు.ఇదే విషయమై తాము తాటి బిక్షం,సర్పంచును ప్రశ్నించగ మాపై దౌర్జన్యనికి పాల్పడుతున్నడన్నారు.తక్షణమే అధికారులుఈ వివాదం పై విచారణ చేసి చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలన్నారు.

## ఇల్లందులో పర్యటించిన సింగరేణి నూతన సీఎండీ బలరామ్



ఇల్లందు,అర్బన్,జనవరి, (ప్రభాతవార్త)7:

సింగరేణి నూతనం సీఎండీ బలరామ్ ఇల్లందు కోయ్యగూడెం ఓసీని ఆదివారం అకస్మికంగ సందర్శించారు.ఈ సందర్భంగ ఓసీ వ్యూపాయింట్‌వద్ద నుంచి ఓసీ పనితీరు పరిశీలించారు.అదే విధంగ సర్‌ఫేస్ మైనర్ పనితీరు అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.రోజు ఉత్పత్తి,బొగ్గు రవాణ,సంస్థ సూచించిన లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఇదిఇలా ఉండగ మొదటి సారి ఇల్లందుకు వచ్చిన అయనకు స్థానిక జీఎం జాన్ ఆనంద్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అయన వెంట డైరెక్టర్ పిపి జీ వెంకటేశ్వరరెడ్డి,డైరెక్టర్ ఆపరేషన్ వికే శ్రీనివాస్,గురుయ్య, దీక్షితులు,ప్రాజెక్టు అధికారి ప్రహల్లాద్,డిజీఎం పర్స నల జీవి మోహన్‌రావు తదితరులు ఆపాల్గొన్నారు.

## క్రీడాపోటీలను ప్రారంభించిన చైర్మన్

ఇల్లందు,అర్బన్,జనవరి, (ప్రభాతవార్త)7:



24 ఏరియా సింగరేణి గ్రౌండ్ నందు ఎస్ఎఫ్‌సీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సెవనర్స్ ఫుట్‌బాల్ పోటీలను ఆదివారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ,క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు.క్రీడలు స్నేహభావాన్నిపెంపొందించేలా ఉండాలన్నారు.ఇది ఇలా ఉండగ ఈ పోటీలో మొత్తం 10టీమ్స్ పాల్గొన్నయని నిర్వహకులు రవి,సుమన్ తెలిపారు.

# రానున్న ఎన్నికలకు సిద్ధం అవుదాం

-ప్రతిపక్షంలో ఉంటూనే ప్రజల తరపున పోరాడుదాం- భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదే-మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**దమ్మపేట, జనవరి 7 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రతిపక్షంలో ఉంటూనే ప్రజల తరపున పోరాడుదామని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా అసెంబ్లీ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసిన ప్రతీ ఒక్కరికి మెచ్చా కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ అని 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ ఎంతో చేసినప్పటికి అమలు కాని హామీలు చెప్పి ప్రజలను నమ్మబలికారని అదే క్రమంలో ప్రజలు కూడా కాంగ్రెస్ ఏదో చేస్తుందని నమ్మారని ఫలితం నేడు చూస్తున్నామని అన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ అంటూ రైతుబంధు పడేదని కాని నేడు రైతుబంధు ఎవరికి పడిందో తెలియని అయోమయంలో ఉన్నారని, ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు. అయినప్పటికి ప్రజు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల తరపున ఉంటామని అన్నారు. అధికారం లేదని ఏ కార్యకర్త అధైర్య పడాల్సిన అవసరం లేదని భవిష్యతన మరలా బిఆర్ఎస్ పార్టీదేనని, కెసిఆర్ బయటకు వస్తే అనేక మార్పులు జరుగుతాయని అన్నారు. తాను తలదించుకునే రాజకీయం ఏనాడు చేయనని ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, మండల కార్యదర్శి దొడ్డ రమేష్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రం అశ్వారావుపేటలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తోకల హరీష్ యొక్క నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఊట్లపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రం ఆధ్వర్యంలో ఇటీవల మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన శీమకుర్తి శ్రీనివాసరావుకు జరుగుతున్న సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినాయకపురంలో జరిగిన అన్నప్రాసన వేడుకలో, అనంతారంలో జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సత్యనారాయణ చౌదరి, జూపల్లి ప్రమోద్, సిపిఐ నాయకులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరీషుని సేవలో ప్రముఖులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కర్ణాటక మెడికల్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రి శరణ్‌ప్రకాష్ పాటిల్





దర్శించుకోగా, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ డీఐజీ వీ.బీ.కమలాసన్‌రెడ్డిలు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు యాదగిరిశ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి క్షేత్ర ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేదశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శాలువాలతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు.



## నేడు తుర్కపల్లి మండలానికి ప్రభుత్వ విప్ రాక

**తుర్కపల్లి ప్రభాతవార్త:** నేడు తుర్కపల్లి మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరవుతున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆదివారం తెలిపారు. మండలానికి చెందిన మొత్తం 37 కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




## పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన కమిటీ ఎన్నిక



**దమ్మపేట, జనవరి 7 ప్రభాతవార్త:** దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఆర్యవైశ్య పెద్దల సమక్షంలో జరిగిన ఈ నూతన కమిటీ ఎన్నికలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా దారా ప్రసాద్ నియమితులయ్యారు. అదే విధంగా కార్యదర్శిగా పసుమర్తి సాయిరాం, కోశాధికారిగా దారా వెంకటేశ్వరావులు నియామకం కాబడ్డారు. నూతన కార్యవర్గంకు పట్టణ ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంఘం తరపున పలు కార్యక్రమాలు నిర్వర్తించి గుర్తింపు తెచ్చుకోవాలని, ఆర్యవైశ్య సభ్యులందరికి వారి కష్టకాలంలో అండదండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## భక్తిప్రపక్తులతో అయోధ్య రాముని అక్షితలు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త:** అయోధ్య రామ పూజిత అక్షింతలను పంపిణీ కార్యక్రమం మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో రామ భక్తులు అక్షింతలతో జై శ్రీరామ్ నినాదాలతో హిందు బంధువులకు అక్షింతలు, స్వామివారి చిత్రం, రామ మందిర నిర్మాణానికి సంబంధించి ఆహ్వాన పత్రికను అందజేశారు. పలువురు హారుతులు ఇచ్చి అక్షింతలను స్వీకరించడం జరిగింది. ఈ క్రమంలో జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ రోజున చేయాల్సిన పనుల గురించి వివరించారు. ప్రాణ ప్రతిష్ఠ సమయంలో ఇంటిల్లిపాది ఇళ్ళు కడుక్కోవడం, స్నానాలు ముగించుకొని గ్రామంలోని దేవాలయానికి చేరుకొని పూజలు ముగించుకున్న అనంతరం వ్యక్తిగతంగా నెత్తిన ధరించడం,చిన్నవారిని దీవించడం చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ఆ రోజు సాయంత్రం ఇంటి ముందు 5 దీపాలు వెలిగించాలని తెలిపారు.

## నూతన వాసవి క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం



**అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 8వ సంస్థాపన సభ నిర్వహించారు. ఈ సభలో గవర్నర్ గుమ్మడి శ్రీనివాసరావు, మాజీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆగిరి వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఇటీవల వావిసవిక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అశ్వారావుపేట వాసవిక్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజ్, సెక్రటరీ కుమార్ రాజ, ట్రెజరర్ సత్యవరపు బాలగంగాధర్, జిల్లా ట్రెజరర్‌గా శీమకుర్తి సుబ్బారావులు ప్రమాణ స్వీకారం చేశారు.

## దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



*తుర్కపల్లి ప్రభాతవార్త:*
తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఆదివారం మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆన్లైన్ నమోదు ప్రక్రియను తప్పులు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని ఆపరేటర్లకు సూచించారు. మండలంలోని 31 గ్రామపంచాయతీల్లో ప్రజాపాలనలో సుమారు 12వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ర్యాంపుల నిర్మాణం: విప్ బీర్ల ఐలయ్య



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*
యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్ నుండి యదగిరిపల్లి వరకు ఉన్న హైవే రోడ్డు నుండి ప్రజల ప్రయాణానికి అనువుగా ఉండటం కోసం ర్యాంపుల నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ మూడు ర్యాంపుల వల్ల యాదగిరిపల్లి, వంగపల్లి, గాంధీ నగర్, మల్లాపూర్, బీసీ కాలనీకి వెళ్లే ప్రజలకు సౌకర్యంగా ఉండటం కోసం ఈ ర్యాంపుల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం యాద్రాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన నూతన నిర్మాణ వ్యాపార సముదాయాలను సందర్శించారు. అనాలోచితంగా ఈ రోడ్డు నిర్మించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, ర్యాంపుల నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా ఈ ర్యాంపుల వల్ల రోడ్డు దిగి వెళ్ళటానికి సౌకర్యంగా ఉంటుందని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్, వైస్ చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్లు సీస విజయలక్ష్మి కృష్ణ, ముఖ్యర్ల మల్లేష్, బిట్టు హరీష్, భరత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, అధికారులు ఆర్ అండ్ బీ ఈఈ శంకరయ్య, జేఈలు భరత్, కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుడికి వెండి పూలబుట్ట బహూకరణ



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*
ప్రముఖ పుణ్యక్షేత్రం యాద్రాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయానికి ఒమేగా హాస్పిటల్ హెచ్‌వైడీ యాజమాన్యం టీ.శ్రీకాంతరావు వారు సుమారు 1 కేజీ బరువు గల వెండి పూలబుట్టను విరాళంగా సమర్పించారు. అదేవిధంగా దేవస్థాన పర్మినెంట్ యావన్మంది సిబ్బందికి వస్త్రములు బహుకరించారు.

## భాగ్యనగర్‌తండాలో 1500లకు పైగా దరఖాస్తులు



*కారేపల్లి, జనవరి 7,, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభల్లో మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా నుండి 1500ల మందికి పైగా లబ్ధిదారులు వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్‌తో పాటు పంచాయితీ కార్యదర్శి సురేష్, సిబ్బందిలు ప్రతి ఇంటికి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయడంతో పాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. అనేక నిరుపేద కుటుంబాల వారు ఇల్లు రేషన్ కార్డు , పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. అదే విధంగా సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు రైతు భరోసా గుర్తింపు చేయాలని కోరారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఆన్‌లైన్ డేటా ఎంట్రీ



*కారేపల్లి,జనవరి 7, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభయహస్తం స్కీంలకు సంబంధించి ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల ద్వారా స్వీకరించిన దరఖాస్తు ఫారాలను ఆన్‌లైన్ ద్వారా డేటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుంది. సింగరేణి మండల పరిధిలోని 41గ్రామ పంచాయితీల ద్వారా సుమారు 23వేలకు పైగా 6గ్యారంటీ స్కీంలకు సంబంధించి ధరఖాస్తు చేసుకున్నారు. ఎంట్రీ ప్రక్రియకు సంబంధించి ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ.... 22కంప్యూటర్ల ద్వారా గ్రామ పంచాయితీల వారీగా 6గ్యారంటీ స్కీంలకు సంబంధించి నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ నెల 12వ తేదీలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరాల సేకరణలో తప్పులు లేకుండా చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి మండలంలో 23వేలకు పైగా వివిధ పథకాలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎవరైనా లబ్ధిదారులు ధరఖాస్తులు ఇవ్వకపోతే పంచాయతీ కార్యదర్శికి గాని ఎంపీడీవో కార్యాలయంలో అందజేయవచ్చునన్నారు. అన్ని గ్రామ పంచాయితీలలో సుమారు 90శాతం పైగా పంపిణీ చేసిన ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## మార్తన్ రన్‌లో ప్రతిభ చాటిన మండల వాసులు



*వలిగొండ, ప్రభాతవార్త :*
రాచకొండ ఇన్‌స్టిట్యూట్ టీం మెజిపల్లి హైద్రాబాద్ కోచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మార్తన్ రన్ 2024 వోవోఆర్ఆర్ సర్వీస్ రోడ్డు (ఘట్‌కేసర్) నుండి హయత్‌నగర్ వరకు నిర్వహించిన రన్‌లో మండలంలోని పొద్దుటూరుకు చెందిన ఐసీసీసీ కార్యాలయంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న దుబ్బ కిషన్ 42.1 కిలోమీటర్ల దూరాన్ని 4 గంటల 22 నిమిషాలలో పూర్తి చేశారు. అదేవిధంగా మల్లెపల్లి గ్రామానికి చెందిన రేగు శ్రీశైలం 42.2 కి.మీ, నాగారం గ్రామానికి చెందిన కట్ట శేఖర్ 21.2 కి.మీ మార్తాన్ రన్‌ను పూర్తి చేయగా వారిని అధికారులు, స్నేహితులు, మండల ప్రముఖులు అభినందించారు.




## రద్దు చేసిన రైళ్ళ పునః రుద్దరణకు అధికారికి వినతి



*కారేపలి, జనవరి 7, ప్రభాతవార్త :*
కారేపల్లి రైల్వే స్టేషన్ నుండి గతంలో నడిచిన రైలును తిరిగి పునఃరుద్దరించాలని కోరుతూ ఆదివారం కాజీపేట రైల్వే అధికారికి స్థానిక బీజేపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత తురక నారాయణ, తాళ్ళూరి రాంబాబులు మాట్లాడుతూ.... కారేపల్లి స్టేషన్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని రైలును పునఃరుద్దరించడం వల్ల ఎంతో మంది విద్యార్థులకు చిరు వ్యాపారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. రద్దు చేసిన కొత్తగూడెం, మణుగూరు, విజయవాడ-మణుగూరు, కొల్లాపూరి-మణుగూరు రైళ్ళను యాధవిధిగా కొనసాగించాలని రైల్వే అధికారులను కోరారు. నిత్యం ఈ రైల్ గుండా వారి అవసరాల నిమిత్తం ప్రయాణం చేసే వారిని ఈ రైలును నిలిపివేయడంతో ప్రయాణీకులు ఎంతో ఇబ్బంది పడవలసి వస్తుందని రైల్వే అధికారికి వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో తురక రవి, వెంకటేశ్వర్లు, సతీష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్ళు

*కారేపల్లి,జనవరి 7,, ప్రభాతవార్త :*



కారేపల్లి మండల కేంద్రంలోని కారేపల్లి సీసీఐ కేంద్రం ద్వారా రైతుల వద్ద నుండి పత్తి కొనుగోళ్ళు చేస్తున్నట్లు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి నిర్మల ఆదివారం పేర్కొన్నారు. కొన్ని రోజులుగా భారీ సంఖ్యలో రైతులు పత్తిని తీసుకురావడంతో బాగా పెరిగాయన్నారు. దీంతో కొనుగోళ్ళు ఇటీవల నిలిపి వేసినట్లు తెలిపారు. గత కొంత కాలంగా సీసీఐ కేంద్రంలో అధిక నిల్వలు ఉండటం వల్ల తాత్కాలికంగా వారం రోజుల పాటు పత్తి కొనుగోళ్ళు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. అయితే రైతులు సోమవారం నుండి తమ పత్తి తీసుకొని వచ్చి విక్రయించుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని 2మండలాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయం



*వలిగొండ, ప్రభాతవార్త :*
మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వట్టిపల్లి నర్సింహ్మా అనారోగ్యంతో మృతిచెందగా ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జంగారెడ్డి సౌజన్యంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని గ్రామపెద్దలు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.

## విజయవంతంగా ముగిసిన ఆర్టీసీ ఉద్యోగుల క్రీడాపోటీలు



**సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు ఖమ్మం రీజనల్ మేనేజర్ వెంకన్న సూచనల మేరకు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో డిపో ఆవరణలోని ఆర్టీసీ ఉద్యోగులకు

క్రీడా పోటీలు వన భోజన కార్యక్రమాలను గత రెండు రోజులుగా జరుగుతున్నటువంటి కార్యక్రమాలు ఆదివారం విజవంతంగా ముగిశాయి. డిపోలోని మొత్తం 170 మంది ఉద్యోగులకు శుక్రవారం నుండి సామూహిక వన భోజనాలతో పాటు ఉద్యోగులందరూ ఆట, పాటలతో ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా మహిళలకు, పురుషులకు వేరు వేరుగా ఆటల పోటీలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఆదివారం బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ క్రీడల వల్ల శరీర ధారుడ్యంతో పాటు వ్యాయామంగా మనల్ని ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు ఈ క్రీడలు దోహదపడుతాయని అన్నారు ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆటల పోటీల్లో పాల్గొనడం, వన భోజనాల్లో పాల్గొనడంచాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు



**పెనుబల్లి, జనవరి 7, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన నరుకుళ్ళ సీతమ్మ ఇటీవల మృతిచెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సీతమ్మ



చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన కొలికిపోగు నాగరత్నం కుటుంబ సభ్యులను పరామర్శించి, నాగరత్నం చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నరుకుళ్ళ కస్తూరి, చింతనిప్పు శ్రీను, సొసైటి అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, సర్పంచ్ చీకటి చిట్టెమ్మ మోహన్‌రావు, రాచబంటి నరసింహారావు, దొడ్డపనేని రవి, నరుకుళ్ళ రాధాకృష్ణ, మొగిలిపువ్వు వెంకటేశ్వరరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, తాళ్ళూరి శేఖర్‌రావు, అశోక్, గౌస్, యలమర్తి శ్రీను, తన్నీరు కృష్ణ, కోట ప్రభాకరరావు, కోమటి ప్రసాద్, ఏటుకూరి వెంకట అప్పారావు, బొంతు వీరయ్య, తిరుమలశెట్టి నాగదాసు, బెల్లంకొండ చలపతిరావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, పెద్దబాబు, వాంకుడోత్ మురళి తదితరులున్నారు.

# సత్తుపల్లి వార్త

## మంచినీటి బోరుకు మరమ్మత్తులు



**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త**
కల్లూరు నుంచి చంద్రుపట్ల రహదారిలో గత కొన్ని రోజులుగా మంచినీటి బోరుకు మరమ్మత్తులకు నోచుకోక ఐదు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి వెళ్ళటంతో స్పందించిన కల్లూరు ఎంపిడిఓ, చంద్రుపట్ల సర్పంచ్, కార్యదర్శులు ఆదివారం సదరు బోరుకు మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా కల్లూరు, వాచ్యానాయక్ తండా, రఘునాథగూడెం, ఖాన్‌ఖాన్‌పేట, చంద్రుపట్ల గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాలకు పంపిణీ చేసిన శ్రీరామ అక్షితలు



**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని 31 గ్రామ పంచాయితీలకు గాను 50 గ్రామాలలో రామాలయ కమిటీలు వారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీల వారికి శ్రీరామ భక్తులకు ఆదివారం ఆలయ కమిటీలకు అందజేశారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి, పెద్దకోరుకొండి, చెన్నూరు, ముచ్చవరం, పేరువంచ, చంద్రుపట్ల, బత్తులపల్లి, కల్లూరు తదితర గ్రామాలలో ఉన్న రామాలయ కమిటీల వారు రామ భక్తులకు ఆదివారం శ్రీరామనామ స్మరణతో ఇంటింటికి అందజేశారు. అయోధ్యలో శ్రీరామ దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా అక్షింతలను పంపిణీ చేసినట్లు ఆలయాల కమిటీల వారు తెలిపారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## సత్తుపల్లిలో క్రికెట్ బాక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:**
గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని యువకులకు క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను తమ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని లిలిత కుమారి హాస్పిటల్ రోడ్డులో విఆర్ క్రికెట్ బాక్స్‌ను ఆదివారం ఎ మ్మెల్యే





రాఘమయి ప్రారంభించారు. ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతలు క్రికెట్ బ్యాటింగ్ చేయగా, దయానంద్ బౌలింగ్ చేసి పలువురిని ఆకర్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివశించే యువతలోని నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటుంటి ఆడిటోరియంల అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడలు యువకులకు శరీర ధారుధ్యానికి ఎంతగానో దోహద పడుతాయని, క్రీడల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహయ, సహకారాలు అందిస్తుందని ఆమె అన్నారు. క్రీడల కోసం వీఆర్ క్రికెట్ బాక్స్‌ను ఏర్పాటు చేసిన జనకనూరి విరంచిని ఎమ్మెల్యే రాఘమయి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌ను దంపతులను జనకనూరి శ్రీనివాసరాజు, శైలజ దంపతులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పీవో ఎస్. వెంకటాచారి, విరంచి కుటుంబ సభ్యులు సీతారావమ్మ , భాను ప్రకాష్ రాజు, శ్రీకాంత్, ఇందిర, మధుసుధన్‌రాజు, శ్యామ్ కృష్ణ, మాధవిలతో పాటు సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, కమల్ పాషా, గోలి శ్రీనివాసరెడ్డి, పింగలి శామ్యూల్, మహిళా కాంగ్రెస్‌నాయకురాలు కుమారి, సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మట్టా దయానంద్



**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త**
మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో టివి9 జిల్లా విలేకరి నాయుడు నారాయణరావు కుమారుని జన్మదిన దినోత్సవ వేడుకల్లో ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, మచ్చా వెంకటేశ్వరరావు, చందు, బాగం ప్రభాకర్ చౌదరి, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షితల వితరణ

**వలిగొండ, ప్రభాతవార్త :**
అయోధ్య రామాలయంలో శ్రీరామచంద్రమూర్తి ప్రాణప్రతిష్ట ప్రసాదంగా దేశంలోని ప్రతి ఇంటింటికి అక్షింతలు వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆదివారం వలిగొండ మండలం కేంద్రానికి చేరుకోగా స్థానిక సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దంతూరి సత్తయ్యగౌడ్, సీలోజు శ్రీరాములు, రాచకొండ క్రిష్ణ, బచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్‌కుమార్, బుంగమట్ల మహేష్, మైసొల్ల మచ్చగిరి, గోద శ్రీనివాస్, శీల పాండు, అభిరాం, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామప్రజలు సుభిక్షంగా ఉండాలి



**మరిపెడ,జనవరి7,ప్రభాతవార్త**

శ్రీరామచంద్రుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు పిల్లాపాపలతో, పశుసంపదలతో, ఆయురారోగ్యాలతో తులతూగుతూ ఆనందోత్సవాలతో ఉండాలని సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో అయోద్యలో శ్రీరామమందిర నిర్మాణం పూర్తిచేసుకొని ఈ నెల 22న ప్రతిష్టాపన జరుగబోతున్న శుభసందర్భంగా శ్రీరాముని పూజిత అక్షింతలను ఇంటింటికి వితరణ చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ భజనలతో భక్తులు వీధివీధినా తరుగడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శ్రీను, భద్రయ్య, ఎల్లయ్య, తిరుమలరావు, చిన్న ఎల్లయ్య, దాసయ్య పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలి



**మరిపెడ,జనవరి7,ప్రభాతవార్త**

మండలంలోని బీచురాజుపల్లి శివారు జర్పులతండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని తండావాసులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం బిఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అనంతరం తండావాసులు మాట్లాడుతూ సుమారు 650జనాభా ఉన్న జర్పుల తండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో జర్పుల తండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారని తండావాసులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారన్న నేపంతో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటును రద్దు చేయడం బిఆర్ఎస్ నాయకుల పనే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, బాలాజీ, లక్‌పతి, నెహ్రునాయక్‌లతో పాటు తండావాసులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు



**మహబూబాబాద్,జనవరి7,ప్రభాతవార్త**

రాష్ట్రంలో సీతక్క ఇటీవల మంత్రిగా బాద్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన లంబాడిల ఆరాద్య దైవం అయిన సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15ను ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క తప్పకుండా అదిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, 10వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్, యువజన అధ్యక్షుడు ధరావత్ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష తులసి పూజలు



**నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:**

ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీరాజగోపాలస్వామి దేవాలయం నందు లక్ష తులసి పూజా కార్యక్రమంను అర్చకులు ఘనంగా నిర్వహించారు. సన్నాయి మేళ్ళతాళ్ళాలతో, వేదమంత్రాలతో అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణారావుకు ఉత్తమ కవితా పురస్కారం ప్రధానం



**కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ తెలుగు రెండోవ మహా సభలను పురస్కరించుకుని నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు కవి సమ్మేళనంలో కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న కవి కొత్తపల్లి కృష్ణారావుకు "మాతృశ్రీ" మాతృభాషా నీకు వందనం" అన్న కవితకు ఉత్తమ కవితా పురస్కారంను ఆదివారం ప్రధానం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవిఎస్ఎన్ రాజు సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్ర వరంలో 3రోజులు ఘనంగా నిర్వహించారు. 6రాష్ట్రాల గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ దేశాల నుండి కవులు, రచయితలు, కళాకారులు ఈ సభలలో పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఇంటింటా అయోధ్య సీతారాములు అక్షితలు పంపిణీ

**కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:**

కామేపల్లిలో అయోధ్య సీతారాములు అక్షింతలను ఆదివారం ఇంటింటా పంపిణీ చేశారు. అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీఆధ్వర్యంలో సాంప్రదాయ బద్దంగా అత్యంత వైభవంగా గ్రామ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. పండుగ వాతావరణంలో కోలాహాలంగా యాత్రను నిర్వహించారు. తొలుతప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహంకాళి రామనర్సింహం, అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, సభ్యులు గాదె సత్యం, ఆరుద్ర బ్రహ్మం, మోసం కృష్ణమూర్తి, కర్లపాటి రాజు, మేకల నగేష్, కన్నమాల వెంకన్న, కన్నమాల రాంబాబు, కాపర్తి వెంకటాచారి, పేరసాని సందీప్, కేసగాని శ్రీను, బంధం శ్రీను, సర్పంచ్ అజ్మీర అర్జున్, కోటగిరి రాము, నాగుబండి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.






## గంగాధరరావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలి




**నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:**

అమరజీవి నూతక్కి గంగాధరరావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ అధ్యక్షతన సిపిఎం నాయకుడు, అమరజీవి నూతక్కి గంగాధరరావు వర్దంతి సభ జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి నూతక్కి గంగాధరరావు చిత్రపటంకు పలువురు సిపిఎం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు, ఓటములు కమ్యునిస్టు పార్టీలకు సహజమేనని, ఎన్నికలలో గెలిచినా, ఓడినా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించడం ద్వారా అమరజీవి నూతక్కి గంగాధరరావు ఆశయాలు సాధించవచ్చునని ఆయన చెప్పారు. రాభోయే స్దానిక సంస్దల ఎన్నికలలో సిపిఎం పార్టీ ప్రతినిధులు పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఏటుకూరి రామారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరీ, మార్తి కొండలరావు, శ్రీదేవి, పీర్లెస్ చారీ, వల్లంచెట్ల భాస్కరరావు, కే.వెంకటాచారి, వివి లక్ష్మీనారాయణ, నూతక్కి భార్గవ, సైదమ్మ, లక్ష్మి, బాబు, సామాల మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోండి

**నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం ధరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్దానిక విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు పొందేందుకు గాను పట్టభద్రులు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఓటు హక్కు పొందేందుకు గాను పట్టభద్రులు తమ డిగ్రీ మెమో లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడికార్డు, పాస్ ఫోటో, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్, ఇ–మెయిల్ ఐడి లను ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. డిగ్రీ 2020 నవంబర్ లోపు పూర్తి చేసిన వారు ఎమ్మెల్సీ ఓటుకు అర్హులు. డిసెంబర్ 30 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు పట్టభద్రులు తమ ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఇది వరకు ధరఖాస్తు చేసిన వారు కూడా మరల ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.



# 59వ జీవో అక్రమాలపై కలెక్టర్ పంజా

### రూ. 4.35కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాల స్వాధీనం

**ఖమ్మం, జనవరి 7, ప్రభాతవార్త ః** ప్రభుత్వ స్థలాలను అడ్డదారుల్లో 59వ జీవోను ఆసరాగా చేసుకొని అక్రమాలకు పాల్పడిన వాటిపై జిల్లా కలెక్టర్ ఆదివారం పంజా విసిరారు. 59 జీవో ద్వారా విలువైన ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టేందుకు చేసే ప్రయత్నాలను కలెక్టర్ అడ్డుకట్ట వేస్తున్నారు. ఇటీవలనే 415గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరికొన్ని నిర్మాణాలు లేని స్థలాలను గుర్తించి చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ రంగంలో దిగడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయి. అధికార బలాన్ని రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అందిన కాడికి అడ్డదారిలో ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టేందుకు చేసిన పాపాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి తీస్తున్నారు. స్వాక్షాత్తు జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగడంతో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- పటిష్ట చర్యలకు కలెక్టర్ ఆదేశాలు....**

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు జారీ చేసిన జీవో నెం. 59కింద నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలు లేకున్నా దరఖాస్తు చేసి అక్రమంగా క్రమబద్ధీకరణ కోసం ప్రయత్నం చేసిన స్థలాలు గుర్తించి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ పరిధిలో ఖానాపురం సర్వే నెం.272లో 300ల గజాల ప్లాట్, ఖానాపురం దొంకలో 200గజాల 2ప్లాట్లు, 150గజాల ఒక ప్లాట్, వెలుగుమట్ల సర్వే నెం. 412లో 300ల గజాల ప్లాట్ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా పలువురు జీవో 59కింద దరఖాస్తు చేశారన్నారు. అలాంటి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. సుమారు రూ., 4.35కోట్ల విలువైన పై స్థలాలను రెవిన్యూ, మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది నిఘా పెట్టి ఏలాంటి ఆక్రమణలు జరగకుండా, నిర్మాణాలు చేపట్టకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



## పాలేరు నుంచి నీటి విడుదలపై మంత్రులు సమీక్ష

**ఖమ్మం,జనవరి 7, ప్రభాతవార్త ః** సచివాలయంలోని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదలపై సమీక్షా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:** ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్(ఎన్ఫోర్స్మెంట్) గణేష్ ఆదేశాలతో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్(ఎన్ఫోర్స్మెంట్) తిరుపతి సూచనలతో ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేశ్వర్ తన సిబ్బందితో భద్రాచలంలోని ఎక్సైజ్ చెక్ పోస్ట్ గోదావరి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఐచర్ వ్యాన్‌లో ఖాళీ ట్రే మధ్యలో 114 కేజీల ఎండు గంజాయిని చింతూరు(ఆంధ్రప్రదేశ్) నుండి ఔరంగబాద్(మధ్య ప్రదేశ్)కు రవాణా చేస్తున్న విజయ్ సందు గైక్వాడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అధికారులు అతనిని విచారించగా నాసిక్‌కి చెందిన మహావీర్ అశోక్ మలుకి చెందిన గంజాయిని ఔరంగబాద్‌కి రవాణా చేస్తున్నాను అని తెలిపారు. అధికారులు వీరిద్దరిపై కేసు నమోదు చేసి గంజాయిని, ఐచర్ వ్యాన్, రూ.12వేల నగదును, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.35 లక్షలు ఉంటుందని అసిస్టెంట్ కమీషనర్ గణేష్ తెలిపారు. ఇట్టి దాడులలో ఎస్ఐ ముబషిర్ అహమ్మద్, హెడ్ కానిస్టేబుల్స్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, వెంకటేష్, హన్మాంతరావు, విజయ్ పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి దాతలు సహకరించండి



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ శ్రీరాంనగర్ రోడ్ నెం:9లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థాన ఆవరణలో శివాలయం నిర్మాణానికి కమిటీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో భక్త మహాశయులు శివాలయం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆలయ కమిటీ కోరుకుంటుంది. శివాలయ నిర్మాణానికి అంచనా వ్యయం 30 లక్షల వరకు అవుతుందని కమిటీ అంచనా వేసింది. అధిక సంఖ్యలో భక్తులు సహకరించవలసిందిగా కమిటీ కోరింది. ఆదివారం శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో శివాలయ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, హేమ, ఆలయ ధర్మకర్త వెంకన్న, రాము, నాంచారయ్య, కొత్తపల్లి కోటయ్య, శ్రీనివాస్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కరపత్రాలను విడుదల చేసింది.



## దుమ్ముగూడెంలో అయోధ్య అక్షింతల ఊరేగింపు

**-శ్రీ ఆత్మారామచంద్రస్వామి ఆలయం వద్ద అక్షంతలకు పూజలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ అక్షంతలను ఆదివారం దుమ్ముగూడెం గ్రామం పురవీధుల్లో అత్యంత వైభవంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి ఆలయం వద్ద ఆలయ పురోహితుడు సత్యనారాయణమూర్తి, కండ్రపు త్రినాధరెడ్డి ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళలు, డప్పు వాయిద్యాలు నడుమ దుమ్ముగూడెం గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు గ్రామంలోని భక్తులు, మహిళలు స్వాగతం పలికి మంగళహారతులను అందించారు. స్వామి వారి అక్షింతలకు పూజలు నిర్వహించారు. గ్రామంలో జై శ్రీరాం జైజైశ్రీరామ నామఘోషతో పురవీదులు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, కండ్రపు సింగరయ్యరెడ్డి, దల్లి వేణుబాబు, కెల్లా శేఖర్, పోతబద్దుల మోహన్‌రావు, కర్రి రవీంద్రకుమార్, గడ్డం బాలాజీ, బోర పవన్, మహిళా భక్తులు వెంకటదుర్గ, రుక్మిణి, సంధ్య, క్రిష్ణవేణి, నీలిమ, మణి, సత్యవతి, ఉమ, హరిత, లావణ్య, బేబి, సృజన, రాజేశ్వరి, లక్ష్మి, కాంచన,శారద, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**-బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**-టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్లీనంలో రాష్ట్ర కార్యదర్శి రవి**

**-ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలు పెంచాలి .. ఎమ్మెల్యే డా.తెల్లం**

**చర్ల, ప్రభాతవార్త :** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్లీనం చర్ల మండలం కేంద్రంలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సభా ప్రారంభం ముందుగా యూటీఎఫ్ పూర్వ జిల్లా మాజీ కార్యదర్శి ఎం.క్రిష్టియన్‌దాస్ జాతీయ పతాకాన్ని, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావా రవి ఎస్‌టీఎఫ్ఐ పతాకాన్ని, యూటీఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి టీ.వీ.చలం టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు బీ.కిషోర్‌సింగ్ అధ్యక్షతన జిల్లా ప్లీనం ప్రారంభించగా తొలుత జిల్లా టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షుడు బీ.మురళీమోహన్ ఆహ్వాన సందేశం ఇచ్చారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ .. కేంద్రం అమలు చేస్తున్న పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం తిరిగి అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించి, పేద వర్గాలకు నష్టదాయకంగాను, ఫెడరల్ స్పూర్తిని దెబ్బతీసేలా ఉన్న జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలని, శాస్త్రీయ విధానం అమలు జరుపుతూ, బడ్జెట్‌లో విద్యారంగ నిధులు 10 శాతం కేటాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా ఉంటూ జీవో.317 అప్పీల్‌ను పరిష్కరించాలని, పండిట్, పీఈటీల అప్‌గ్రేడ్ సమస్యను తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను, పీఆర్సీ అరియర్స్, ఇతర ట్రెజరర్స్, బిల్లులను త్వరగా క్లియర్ చేయాలని కోరారు. మెగా డీఎస్సీ ప్రకటించి



ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని అన్నారు.

**-ఏజెన్సీ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న టీఎస్‌యూటీఎఫ్‌కు అభినందనలు**

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

మధ్యాహ్నం జరిగిన సభలో ముఖ్య అతిధిగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు డా.తెల్ల వెంకట్రావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ .. పాఠశాలలకు బోధనేతర సిబ్బంది చాలా అవసరం అన్నారు. ప్రైవేటు కంటే ప్రభుత్వ రంగంలోనే విద్యా నాణ్యత బాగుందని, అందుకు పాటు పడుతున్న ఉపాధ్యాయులను టీఎస్‌యూటీఎఫ్ నాయకత్వాన్ని అభినందించారు. ఏజెన్సీలో విద్యాసౌకర్యాలు ప్రత్యేకంగా పెంచాలని, భార్యభర్తలైన ఉద్యోగులు దగ్గర ప్రాంతాలలో ఉండేలా ఏర్పాట్లు చేయాలని, అందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళతానని అన్నారు. ఈ సమావేశంలో గత సంవత్సర కాలంగా టీఎస్‌యూటీఎఫ్ నిర్వహించిన పోరాట కార్యకలాపాలను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కృష్ణ వివరించారు. జిల్లాలోని విద్యారంగ పరిస్థితులను పలువురు ప్రతినిధులు చర్చించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై పలు తీర్మానాలు, పోరాట కార్యక్రమాలు రూపొందించారు. ఈ సభలో ముఖ్య అతిధులుగా చర్ల ఎంపీపీ జీ.కోదండరామయ్య, జడ్పీటీసీ ఇర్ప శాంత, సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావులు పాల్గొనగా, రాష్ట్ర టీఎస్‌యూటీఎఫ్ కార్యదర్శి బీ.రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వీ.వరలక్ష్మి, బీ.మురళి మోహన్, కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పీ.రాధ పాల్గొన్నారు.